కరీంనగర్ వార్త
సోమవారం 7, నవంబర్ 2022 | 16 పేజీలు



## కన్నుల పండుగగా లక్ష దీపారాధన మహోత్సవం



16లో...

## గోదావరమ్మ గోడు



రామగిరి, ప్రభాతవార్త: భారతదేశంలో ఉన్ననదుల్లో అతి పోడవైన నదుల్లో రెండో నదిగా మన గోదావరి నది పేరుగాంచిది. ఈ నదిలో తెలంగాణ రాష్టంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ఉన్న సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏఎల్‌పి, ఓసిపి2 గన్నుల్లోని (మైనింగ్‌లోని) బ్లాసింగ్‌కు ఉపయోగిచే పదార్థాలు, బొగ్గు చూరా, భారీ యంత్రాలకు నిత్యం వినియోగించే ఆయిల్, గ్రీస్ తదితర కెమికల్స్ పదార్థాలతో కలుషితమైన నీరు ప్రవహిస్తుంది. దీనిలో నిత్యం 7వేలపై క్యూబిక్ మీటర్ల నీరు కాగా గనుల్లో వివిధ అవసరాలకు 3వేలపై క్యూబిక్ మీటర్ల నీరు కాగా మిగిలిన నీరు సుమారుగా 4 వేలపై క్యూబిక్ మీటర్ల నీరు ఇదే ప్రాంతంలో నుంచి ప్రవహిస్తున్న బొక్కల వాగులో కలుస్తోంది.



2 లో..

- పవిత్ర నదిలోకి కలుషిత వ్యర్థాలు
- సింగరేణి నిర్లక్ష్యంతో పొంచి ఉన్న పెను ప్రమాదం
- సింగరేణి వ్యాప్తంగా ఇదే నిర్లక్ష్యం
- చోద్యం చూస్తున్న పోల్యూషన్ కంట్రోల్ బోర్డు

## ఏకగ్రీవ పంచాయతీలకు అందని నజరానా




### ఏళ్లుగా తప్పని ఎదురుచూపులు

సిరిసిల్ల, ప్రభాతవార్త : పంచాయతీ ఎన్నికలకు ముందు సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ఆయా గ్రామ పంచాయతీల అభివృద్ధికి 15 లక్షల రూపాయలు నిధులు నజరానాగా అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు ప్రకటించింది. ఎన్నికలకు నాయకులు వెళ్లే కన్నా ఏకగ్రీవం గ్రామాలు చేసుకుంటే బాగుపడతాయని రాజకీయ నాయకులు గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చి జిల్లాలో పంచాయతీల్లో ఏకగ్రీవంగా పాలక వర్గాలను ఎన్నుకున్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రభుత్వ నిధులు రూ.10 లక్షలు, సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యే నిధులు నుంచి మరో రూ.5 లక్షలు మొత్తం రూ.15 లక్షల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రోత్సాహక నగదును గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించు కోవడంతో పాటు సమస్యలను గ్రామ ప్రజలు పరిష్కరించుకోవచ్చని ఏకగ్రీవ సర్పంచులు ఆశించారు.

2 లో..

### మునుగోడు ఎన్నిక

**సిపిఐ 5, సిపిఎం 2 డివిజన్లలో ఉభయ కమ్యూనిస్టుల డిమాండ్**

## సింగరేణిలో ప్రభావం?

గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్ర రాజకీయాల భవిష్యత్‌కు ఒక దశ, దిశ నిర్దేశించిన మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం సింగరేణి సంస్థపై పడే అవకాశాలున్నాయి. మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు సిపిఐ–సిపిఎం లాంటి ఉభయ కమ్యూనిస్టు పార్టీల సహకారం వల్లనే మునుగోడులో విజయం సాధించి రాజకీయంగా టిఆర్‌ఎస్ పార్టీ తల ఎత్తుకోగలిగిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒక దశలో టిఆర్‌ఎస్ పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా తయారైన మునుగోడు ఎన్నికలు గెలుపు పెద్ద సమస్యగా తయారైన తరుణంలో కమ్యూనిస్టులు సహకరించారు. అయినప్పటికీ టిఆర్‌ఎస్ పార్టీ గెలుపు గగనమే అయింది. ఇందుకోసం కమ్యూనిస్టులు తమ ప్రాబల్యం ఉన్న సింగరేణిలో జరుగబోయే ఎన్నికలలో తనకు అవకాశం ఇవ్వాలని టిఆర్‌ఎస్ పార్టీ నేతను అడిగారని ఈ మేరకు సూచన ప్రాయంగా మాట్లాడినట్లు తెలుస్తుంది.

2లో...

ONE FAMILY, ONE VISION, ONE MISSION — THE SINGARENI COLLIERIES COMPANY LIMITED — SCCL

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## సద్వినియోగం చేసుకోవాలి

**- సంక్షేమశాఖ మంత్రి కొప్పుల**



16వ పేజీలో...

ధర్మపురి, ప్రభాతవార్త : ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని, రైతులు పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

# గోదావరమ్మ గోడు

మొదటి పేజీ తరువాయి...

దీంతో బొక్కల వాగులోని నీరంతా కాలుష్య కోరల్లో ప్రవహిస్తోంది. అంతే కాదు దీంతో ఈ బొక్కల వాగు రామగిరి మండలంలోని వివిధ గ్రామాలను కలుపుతూ మంథనిలో ఎల్6 కెనాల్ కాల్వ చివరిలో కలిసి భారతదేశంలో ఉన్ననదుల్లో అతి పొడవైన నదుల్లో రెండో నదిగా పేరుగాయించిన గోదావరి నదిలో కలుస్తోంది దీంతో నీరంతా కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతూ ప్రవహిస్తోందని పలువురు నీటి పరిశీలన విశ్లేషకులు (నీటి పర్యావరణ పరిరక్షణల మేధావుల్లోంచి) తెలుస్తోంది.



**పొంచి ఉన్న పెను ప్రమాదం...:** రామగిరి నుంచి మంథని మీదుగా ప్రవహించే ఈ బొక్కల వాగులోని ఈ నీరును రైతులు పంట పొలాలకు ఉపయోగించడం, జీవరాశులకు, తదితర పక్షులు దాహాతీర్థికి ఉపయోగించడం జరుగుతుంది. అయితే ఈ కలుషిత నీరు (మురుగునీరు) నిత్యం రోజులు వారిగా జీవరాశులకు, పక్షులు దాహాతీర్థి తీర్చుకోవడం వల్ల వాటి ఆరోగ్యాలపై తీవ్రమైన ప్రభావం పడుతదని, అంతే కాకుండా వివిధ మొక్కలకు నీటిని వినియోగిస్తే వాటి ఎదుగుదల ప్రశ్నార్థకంగా మారుతదని, అలాగే పంట పొలాలకు సాగుకు వినియోగించడం వల్ల పంట ఉత్పత్తి తగ్గడంమే కాకుండా, పంట సాగు క్రమంలో వినియోగించిన కలుషిత నీటిలోని భారీ లోహాల సాంద్రతలు ఫ్లోరైడ్ సాంద్రత తీవ్రత, హై సెలేనిటీ, నికెల్, టాప్‌టాక్ మెటల్స్, మాంగనీస్, లెడ్, జీంక్ ఆర్సెనిక్ సాంద్రతలు కూడా ఎక్కువ స్థాయిలో ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో ఈ నీటి వాడకం వల్ల వచ్చిన పంటను తిన్న కానీ ఆరోగ్యంపై ప్రభావం పడవచ్చునని పలువురు మేధావులు చేప్పట్టిన ప్రాథమిక విచారణలో తెలుస్తోందని విశ్వసనీయంగా తెలిసిన సమాచారం. అయితే ఏది ఎమైనా ఈ సింగరేణి గన్నుల్లోని కలుషిత నీరు బొక్కల వాగు నీటీలో కలవడం వల్ల పంటల సాగుకు, అనేక మొక్కల ఎదుగుదలకు, జీవరాశులకు, తదితర పక్షులు నిత్యం దాహాతీర్థి తీర్చుకోవడం వల్ల రాబోయ్యే రోజుల్లో పెను ప్రమాదం పొంచి ఉన్నదా అనే అనుమానాలు వ్యక్తమైతున్నాయి.

**సింగరేణి అధికారుల నిర్లక్ష్యం.?:** సింగరేణి వ్యాప్తతంగా సుమారుగా 20పైగా ఉపరితల గనులు, 24పైగా అండర్‌గ్రౌండ్ బావులు ఉన్నాయి. వాటీల్లోంచి నిరంతరంగా బొగ్గు ఉత్పత్తిని కొనసాగింస్తున్నారు. అయితే ఈ క్రమంలో వెలువడే ఊట నీరు, అదే విధంగా వర్షపు నీరంతా గని ప్రాంత విస్తీరణలో జాలు పారుతో బ్లాస్టింగ్‌కు ఉపయోగించిన కెమికల్స్,భారీ యంత్రాలకు వినియోగించిన ఆయిల్, గ్రీస్, డిజిల్, పెట్రోల్, తదితర కెమికల్స్ పదార్థాలతో కలుషితమై నీరంతా (మురుగునీరు) సుమారుగా 7వేలపై క్యూబిక్ మీటర్ల నిర్ధిశించిన సంపులో స్టోర్ చేయడం జరుగుతోంది. అయితే ఈ క్రమంలో ఈ కలుషిత నీటినంతా భారీ స్థాయిలోని కేపాసిట్ గల పంపులతో నిత్యం లక్ష్యల గ్యాలరీల నీటిని గన్నుల్లోంచి కొత్త వివిధ అవసరాలకు వాడుకోగా మిగిలి 4వేల క్యూబిక్ మీటర్ల నీరును తోడేస్తున్నారు. అయితే నీటినంతా ముందుగా ఒక ఎస్‌టీపిలో శుద్ధిచేసి కానీ, లేదా ఒక ఫిల్టర్ బెడ్‌ను నిర్మించి అందులో శుభ్రపర్చి మాత్రమే వాగుల్లో కానీ, నదుల్లో కానీ, కాల్వలో కానీ కలుపాల్సి ఉంటుంది. కానీ ఇవేం నింబంధనలు లేక్కా చేయాకుండా తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎలోని అధికారుల నిర్లక్ష్యంతో గత కొని నెలలుగా ఈ పర్యావరణ పరిరక్షణకు వ్యతీరేకంగా బొగ్గు గన్నుల్లోని నీటినంతా బొక్కల వాగులో కలుపుతున్నారు.

**ఏపిఎ,ఆర్జీ3లోనేనా సింగరేణి వ్యాప్తంగా ఇదే నిర్లక్ష్యమా.?:** సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఉపరితల, అండర్ గ్రౌండ్‌ల్లోని కలుషిత నీరును వృద్ధి చేసి వదలడంలో భాగంగా ఆయా గనుల వద్ద ఫిల్టర్ బెడ్‌లను ఆయా సంబంధిత అధికారులు నిర్మాంచి శుద్ధి చేసి పంపుతున్నారని సమాచారం. కానీ ఆ నింబంధనలను రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3లోని ఓసిపీ2, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు అధికారుల నిర్లక్ష్యంతోనే ఇక్కడా అమలు కావడం లేదా లేకా సింగరేణి వ్యాప్తంగా ఉన్న కొన్ని గన్నుల్లో కూడా ఇక్కడి నిర్లక్ష్యం వలే కలుషిత నీరంతా తదితర ప్రాంతాలోని వివిధ నదుల్లో, వాగుల్లో, కాల్వల్లో ఒదలడం జరుగతుందా అనే అనుమానాలు వ్యక్తంమైతున్నాయి. దీనిపై కేంద్ర, రాష్ట్రల పొలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు నిగ్గు తేల్చాల్చి చర్యలు తీసుకోవాల్సిన భాధ్యతతో పాటు తదితర ప్రజల్లోంచి, పర్యవరణ ప్రేమికుల్లోంచి వెలువడుతున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉంది.

**పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల నిర్లక్ష్యమా.?:** సంబంధిత అంశంపై ప్రతి నెలలో రెండు సార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తనిఖీలు చేయాల్సిన ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ఏరియాలోని గోదావరిఖనిలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల నిర్లక్ష్యంతో ఈ వ్యవహారం జరుగుతుందా, అనే అనమానాలు వ్యక్తంమైతున్నాయి. మరీ దీనిపై రాష్ట్ర పొల్యూషన్ బోర్డు అధికారుల విచారింస్తారో వేచి చూడాలి.

**శుద్ధిచేసి బయటకు పంపించాలి..మంథని కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కాచె శశిభూషణ్:** రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఏపిఎ, ఆర్జీ3 ఏరియాలోని గనుల్లోంచి వెలువడే నీరంతా భారీ వాహనాలకు వినియోగించే గ్రీస్, ఆయిల్, నిత్యం గనుల్లో చేసే బ్లాస్టింగ్‌లో వాడే కెమికల్స్, బొగ్గు చూరా తదితర పదార్థాలతో కలుషితమైన నీరు బొక్కల వాగులో కలపడం వల్ల నీటి కాలుష్యం జరుగుతుంది.



ఈ నీరు నిత్యం పశువులు త్రాగడం వల్ల రాబోయ్యే రోజుల్లో అవి అనారోగ్యాలకు గురవడం జరుగుతుంది. అదే విధంగా భూసారం దెబ్బ తినడంతో పాటు, పంటల సాగుకు ఉపయోగించడం వల్ల పంట ఉత్పత్తి తగ్గుంది. తక్షణమే సింగరేణి గన్నుల్లోంచి బయటకు తోడి వాగులో వదిలే క్రమంలో (పిసిబి) పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమ నింబంధనలు తూచా తప్పాకుండా పాటించాలి. అదే విధంగా నిత్యం బయటకు తోడేస్తున్న సుమారుగా 4000పై క్యూబిక్ మీటర్ల నీటిని నాణ్యతలు పరీక్షించి తక్షణమే పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఈ కాలుష్య నియమ నింబంధలు పాటించకుంటే త్వరలో కోర్టును ఆశ్రయించడం జరుగుతుందని మంథని కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కాచె శశిభూషణ్ తెలిపారు.

**ఒకటికి రెండు సార్లు పరీక్షించి శుద్ధి చేయాలి...వేముగంటి రాఘురామ్ రావు పర్యవరణ పరీరక్షణ వేత్త (ఓయూ సూపర్డెంట్):** ఏ వ్యక్తి గాని ఏ ప్రభుత్వ సంస్థలు కానీ ఈ పరిసరాలను అపరిశుభ్రం, కలుషితం చేయడానికి ఎవరికి అధికారం లేదు. దీని వల్ల ప్రాణకోటే కాదు, జీవకోటికి తీవ్ర నష్టం అనేక వ్యాధులు, రోగాలు, వివిధ రకాల క్యాన్సర్లు వస్తాయని, అదే విధంగా పరిసరాల ప్లాస్టిక్, నీటీ కాలుష్యంతోనే అన్ని రకాల క్లినికల్ పరిక్షల్లో నిరుపితమైంది. సింగరేణి సంస్థ అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థనే కాదు. ప్రజలకు



అనేక రకాలుగా మేలు చేసే సంస్థ కాబట్టి, సంస్థ నుంచి బయటకు వదులుతున్న నీరుపై ఒకటికి రెండు సార్లు పరీక్షించాలి, అదే విధంగా ఇప్పట్టికే ఈ నీరును శుద్ధి చేసే కేంద్రం ఉంటే మంచిది. లేకుంటే సంస్థకు ఎన్ని కోట్ల ఖర్చు వచ్చిన వెనకడుగు వేయకుండా శుద్ధి చేసే కేంద్రంను ఏర్పాటు చేయాలి. అందరు కలిసి కట్టుగా కాపాడాల్సి బాధ్యత ప్రతి మానవుడిపై ఉంది...వేముగంటి రాఘురామ్ రావు పర్యవరణ పరీరక్షణ వేత్త (హైదరాబాద్ ఉస్మానియా యునివర్స్‌టీ)

**కేంద్ర పోల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేయాలి: ఓయూ టివిఐవి అధ్యక్షులు శంకర్:** రాష్ట్రంలో ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రభుత్వ పరిధిలోనే పని చేస్తోంది. అలాగే ఈ సింగరేణి సంస్థ కూడా రాష్ట్ర పరిధిలోనే సంస్థ పని పరిధిలోనే ఉంది. అందుకే ఈ బోర్డ్ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఫిర్యాధు చేసిన వారు పట్టించుకోరు. పట్టించుకున్న తూతూ మంత్రంగా పరీక్షించి సంస్థకు అనుకూలంగానే రిపోర్టు ఇవ్వడం జరుగుద్ది. ఒక వేల ఒకరో ఇద్దరో అధికారులు నిక్కసుగా రిపోర్టు ఇచ్చిన కానీ ఈ రిపోర్టును యజమాన్యం ప్రభుత్వంకు సమర్పించదు. అందుకే కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు కేంద్ర నాయకుల దృష్టికి తీసుకెళ్ళి ఫిర్యాదు చేయాలి. దీంతో కేంద్ర పొల్యూషన్ బోర్డు చర్యలతో నీటి కలుష్యంను అరికట్టవచ్చు. అదే విధంగా ఏ రకమైన ప్యాక్టరీ, సంస్థకు సంబంధించిన వ్యర్థ జలాలని, కలుషిత నీరుని కచ్చితంగా ప్రత్యేకమైన శుద్ధికరించే పద్ధతిలో శుద్ధికరించి మంచినీటిగా మార్చి మాత్రమే బయకు వదులాల్సిన అవసరం ఉంది. కానీ సింగరేణి సంస్థే కావచ్చు, కంపెనీలు, మరేదైనా కావచ్చు రాష్ట్ర ప్రభుత్వంతో కుమ్మకై త్రాగు నీరు, సాగునీరులో వదలడం వల్ల మానవాళికి, జంతు జాలానికి అన్నింటీకి తీవ్ర ఆరోగ్యా నష్టమే, అదే విధంగా సింగరేణి సంస్థే కావచ్చు, మరే కంపెనీల నుంచి వచ్చే కలుషిత నీరుతో పంటల సాగుతో భూసారం తీవ్రంగా దిబ్బతిటంది. తక్షణమే మానవాలికి ప్రమాదంగా కొనసాగుతున్న చర్యలను మానుకోవాలి. నేను పోరాటల గడ్డ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిడ్డనే నేను కూడా మన ప్రాంతంలో త్వరలో సింగరేణి సంస్థలోంచి వెలువడే నీటీ వల్ల కలిగే ఆనరోగ్యా పరిణామాలపై స్పందించడంతో పాటు దీనిపై అక్కడి రైతులకు, జంతువుల పెంపకదారులకు అవగహన కల్పించి త్వరలో వారికి పక్షాన నిలవడం జరుగుద్ది. వారికి బొక్కల వాగులో వెళ్లే స్వచ్ఛమైన నీరులో కలుషిత నీరు కలవకుండా స్వచ్ఛమైన నీరు అందిచడంకు తమవంతు ప్రయత్నంను హైదరాబాద్ ఉస్మానియా యునివర్స్‌టీ నుంచి చేయడం జరుగుద్దన్నారు..టివిఐవి తెలంగాణ విద్యార్థి ఐక్య వేధిక అధ్యక్షులు (హైదరాబాద్ ఉస్మానియా యునివర్స్‌టీ జేఏసీ, టీయూ జేఏసీ ఛైర్మెన్ శంకర్)



**గ్రావిటితో శుద్ధిచేసి పంపిచడం జరుగుతుంది...ఆర్జీ3,ఏపిఎల అధికార ప్రతినిధి:** రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3లోని ఓసిపీ2, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులోని నీరును శుద్ధిచేసి పంపిస్తున్నారా, ఈ నీరు కులుషిత నీరు కాదా, అని అడుగగా ఆర్జీ3,ఏపిఎల అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దార్ గనుల్లోని నీరు ఆయిల్, గ్రీస్‌తో సంపులో గ్రావిటీతో అయ్యే కాడికి ఫిల్టర్ అవ్వడం జరుగుతుందని ఆర్జీ3,ఏపిఎల అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దార్ తెలిపారు.

**ఫిర్యాదు చేస్తేనే పట్టంచుకుంటాం..గోదావరిఖని పోలుషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బిక్షపతి:** దీనిపై గోదావరిఖని ఏరియా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బిక్షపతిని పోన్‌లో వివిరణ అడుగగా డిమామైండ్ వాటర్ వస్తాదని, కలుషిత నీరు రాదని ఏదైన ఉంటే ఫిర్యాదు చేయ్యండి. అని మాటల మధ్యలోనే పోన్ కట్ చేశారు. మళ్ళీ సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

---

## మునుగోడు ఎన్నిక సింగరేణిలో ప్రభావం?

మొదటి పేజీ తరువాయి...

సింగరేణి కాలరీ సంస్థలో త వ్వరలోనే కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. సింగరేణిలో కూడా సిపిఐ అనుబంధ ఎఐటియుసి (సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) బలమైన శక్తిగా ఉంటుందని అంఛనా వేయవచ్చు. సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలకు గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించిన మొది మూడు పర్యాయాలు ఎఐటియుసి సింగరేణి ఓవరాల్ గుర్తింపు పొందిన సంఘంగా గెలిచింది. అయితే అప్పుడు టిఆర్ఎస్ దాని అనుబంధ సంస్థ టిబిజికెఎస్ (తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం) ఏర్పడలేదు. సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో కమ్యూనిస్టుల ప్రభావం ఉంటుందనేది కమ్యూనిస్టుల వాధన. సింగరేణిలో జరుగబోయే ఎన్నికలలో సింగరేణిలోని 12 డివిజన్‌లలో తనకు 5 డివిజన్‌లను కేటాయించాలని సిపిఐ-ఎఐటియుసి నాయకులు ప్రతిపాదనలు చేస్తుండగా, సిపిఎం అనుబంధ సిఐటియు (సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్) కొనసాగుతుంది. కొన్ని డివిజన్‌లలో బలమైన యూనియన్‌గా ఉన్న సిఐటియు కూడా రెండు డివిజన్‌లు తమకు కేటాయించాలని ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదంతా మునుగోడు ఉప ఎన్నికలకు ముందే సూచన ప్రాయంగా అగ్రనాయకత్వం చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. అయితే మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడానికి సిపిఐ-సిపిఎం పార్టీలు టిఆర్ఎస్ పార్టీతో అలయన్స్ కావడమే ప్రధాన కారణంగా రాజకీయ నాయకులు, పరిశీలకులు దాదాపు అన్ని పరిశీలక వర్గాలు బలంగా నముతున్నారు. ఎందుకంటే ముఖ్యంగా నల్గొండ జిల్లా అంటేనే కమ్యూనిస్టుల కోట అని భావిస్తారు. అందులో మునుగోడు అసెంబ్లీ నియోజక వర్గం అంటే కమ్యూనిస్టుల ప్రభావం చూపుతుందని రాజకీయ నాయకులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నిక ఒక దశలో టిఆర్ఎస్, బిజెపి పార్టీ భవిష్యత్‌ను తెలుపుతుందని రాష్ట్ర రాజకీయ వర్గాలు భావించిన తరుణంలో కమ్యూనిస్ట్ పార్టీల నాయకులు టిఆర్ఎస్ పార్టీతో జత కట్టడం వల్లనే ఈ రోజు కమ్యూనిస్టుల మద్ధతు ఇవ్వడం వల్లనే గెలుపొందారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. అయితే ఈ విషయాన్ని టిబిజికెఎస్ నాయకులు అంతర్గతంగా చర్చించుకుంటున్నట్లు వధంతులు కూడా వస్తున్నాయి.

---

## ఏకగ్రీవ పంచాయతీలకు అందని నజరానా

మొదటి పేజీ తరువాయి...

గ్రామపంచాయతీ ఎన్నికలు 2019 జనవరిలో జరిగాయి. ఇప్పటి వరకు నజరానా నిధులు గ్రామపంచాయతీలకు అందకపోవడంతో పాలకవర్గాలకు నిరాశే మిగిలింది. కొత్తగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలకు మూడేళ్లు గడిచింది. ప్రోత్సాహకాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. గతంలో ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రూ. 7 లక్షల రూపాయల ప్రోత్సాహకం మాత్రమే ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ మొత్తాన్ని పెంచడంతో సర్పంచులు వార్డు సభ్యులు ఎప్పుడు విడుదల చేస్తారని నిరీక్షిస్తున్నారు.

**నిధులు లేక కుంటుపడుతున్న అభివృద్ధి...:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గ్రామపంచాయతీలు 255 ఉన్నాయి. వీటిలో 43 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ప్రతి గ్రామానికి రూ.15 లక్షల చొప్పున రూ.6.45 కోట్లకు పైగా ప్రభుత్వం నుంచి నిధులు అందాల్సి ఉంది. పంచాయతీలో నిధులు లేక గ్రామాల్లో పనులు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా పంచాయతీల్లో నిధులు లేక కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ప్రజాప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ బిల్లులు, పారిశుధ్య కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ ఈఎంఐ ప్రతినెలా చెల్లించేందుకు సైతం నిధులు లేవని అంటున్నారు.

**చెట్ల కిందనే సమావేశాలు...:** గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వాన్నంగా మారాయి. కాలువలు లేక మురుగునీరు రహదారుల పైకి చేరుతుంది. త్రాగునీరు పూర్తిస్థాయిలో అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకవర్గాలు ఏర్పాటు చేసుకునే సమావేశాలకు వేదికలు కరువయ్యాయి. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేక చెట్ల కిందనే సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రోత్సాహక నిధులు వెంటనే అందిస్తే గ్రామాల రూపురేఖలు మార్చవచ్చని ప్రజాప్రతినిధులు ఎదురుచూస్తున్నారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాం..:** ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ప్రోత్సాహక నిధులు రాలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించి నిధులు మంజూరైన వెంటనే ఏకగ్రీవ పంచాయతీలకు అందిస్తాం అని రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారి డిపివో రవీందర్ తెలిపారు.



## అమెరికా పర్యటన సందర్భంగా శుభాకాంక్షలు

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



పూసాల మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పద్మశాలి సంఘం జిల్లాఉపాధ్యక్షుడు సాయిరి పద్మమహేందర్ అమెరికా పర్యటన వెళుతున్న సందర్భంగా పలువురు నేతలు శాస్త్రీనగర్ లోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోగర్రాయి మాజీ సర్పంచ్ గుండ మురళి, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ గోపాల్, తుమ్మ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు గెలుపు తెలంగాణా ప్రజల విజయం

**-గంగాధరలో టపాసులు పేల్చి టిఆర్ఎస్ నాయకుల సంబరాలు**

ప్రభాతవార్త,గంగాధర....



మునుగోడులో టిఆర్ఎస్ పార్టి గెలుపు తెలంగాణా ప్రజలు విజయం అని పార్టి మండలాధ్యక్షులు మేచినేణి నవీన్‌రావు అన్నారు. ఉపెన్నికల ఫలితాలలో టిఆర్‌పార్టి గెలుపుపై ఆదివారం మండల నాయకులుతో గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈకార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తూం మల్లారెడ్డి,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు,నాయకులు వేముల అంజీ,వేముల బాస్కర్, గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

చొప్పదండి ప్రభాతవార్త:



పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గుడి కందుల సత్యం అన్నారు. ఈ మేరకు పట్టణంలో పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియూ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. చేనేత వస్త్రాలపై జిఎస్‌టిని ఎత్తివేయాలని ఆయుష్మాన్ భవ తక్షనమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల మాదిరిగా వర్కర్స్‌కు ఒనర్స్ పతాకాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని అన్నారు. అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూమ్ కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షులు మారంపెల్లి నాగభూషణం, జిల్లా ఉపాధ్యాక్షులు వై. క్రిష్ణహరి, నాయకులు దూస నర్సింహులు, చిట్యాల సత్యనారాయణ, వెంకటేశం, నారాయణ, బి. శంకర్, రాములు, రాజేశం,లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా నల్ల జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



టీఆర్ఎస్ రాష్ట్ర నేత, నల్లఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు నిరుపేదల పెన్నిధి నల్ల మనోహర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన అభిమానులు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. మండలంలోని నీరుకుల్ల, నారాయణపూర్, సుల్తానాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ఎక్కడ ఆపద వచ్చిన ఏకష్టం వచ్చిన అన్ని రకాలుగా నేనున్నానంటూ అభయ హస్తం ఇచ్చి ఎంతోమంది నిరాశ్రయులు ఆసుపత్రులలో చికిత్సకు డబ్బులు లేక అలమటిస్తున్న సందర్భాలలో ఆర్థిక సహాయం చేయడం కాకుండా ఆసుపత్రికి వెళ్లి యోగక్షేమాలను చూసుకుంటున్న గొపంప వ్యక్తి నల్ల మనోహర్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిగిరి సతీష్‌రెడ్డి, బషీర్, రఫీక్, కొమ్మ సతీష్, దాసరి శ్రీకాంత్, పోగుల మహేష్, కల్లెపల్లి సాయి, కల్లెపల్లి శంకర్, కల్లెపల్లి వినోద్, కల్లెపల్లి సాయి, బాలసాని మల్లేశ్, వడ్లూరి కిరణ్, పులిపాక సంకీర్త్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు

వేములవాడ, ప్రభాతవార్త :

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల వేములవాడ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో నేతలు సంబరాలు జరిపారు. పట్టణంలోని తెలంగాణచౌక్ వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**-రెండు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**-ఎంపీపీ చంద్రయ్య**

కోనరావుపేట,ప్రభాతవార్త



గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర లభిస్తుందనీ ఎంపీపీ చంద్రయ్య అన్నారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు వెంకట్రావుపేట గ్రామాల్లో కోనరావుపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర కల్పిస్తుందన్నారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, సర్పంచ్ సంతోష్, ప్యాక్స్ చైర్మన్ బండనర్సయ్య,టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శయ్య,వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్‌లు పల్లం సత్తయ్య,రమేష్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, దేవరకొండ తిరుపతి,రవీందర్‌లు, రైతులు ఉన్నారు.

## బీజేపీ అహంకారానికి మునుగోడు ప్రజలు చెప్పుదెబ్బ కొట్టిండ్రు

**బీజేపీ పార్టీ అంతు చూస్తాం**

**మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు పట్ల సంబరాలు**

**కరీంనగర్ సుడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు**

మానకొండూర్, ప్రభాతవార్త:



బీజేపీ అహంకారానికి మునుగోడు ప్రజలు చెప్పుదెబ్బ కొట్టిండ్రని కరీంనగర్ సుడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు అన్నారు ఆదివారం మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డి గెలుపు పట్ల మండల టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ సుడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నోరు విప్పితే ముఖ్యమంత్రి కేసీఆర్ వారి కుటుంబం, టీఆర్ఎస్ పార్టీని విమర్ధించే వారికి మునుగోడు ప్రజలు వారి నాలుక కోసినట్లుగా బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగైట్లే, రాబోయే రోజుల్లో బీజేపీని భూస్తాపితం చేయడమే టీఆర్ఎస్ లక్ష్యం అన్నారు. బీజేపీ పార్టీ నేతలరా ఖబర్దార్ మీఅంతు చూస్తా మని హెచ్చరించారు. మునుగోడులో టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేసిన ప్రతికార్యకర్తకు నాయకులకు జీవిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచన శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ పృథ్వీరాజ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, నెల్లి మురళి, శంకర్, మండల టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### పల్లెల్లో టీఆర్ఎస్ సంబరాలు

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డి గెలుపు పట్ల ఆదివారం మండలంలోని వెల్ది, కొండపలకల, గంగిపల్లి, అన్నారం, పచ్చునూర్, ఊటూర్, పలు గ్రామాల్లో టీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**- మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మెన్ వడ్లూరి గంగరాజు**

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌పై చేస్తున్న అసత్య ప్రచారాలు తక్షణమే మానుకోవాలని మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అద్యక్షులు వడ్లూరి గంగరాజు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చొప్పదండి మార్కెట్ కమిటి ప్రతిపాదనలపై టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేపై చౌకబారుతనంగా మాట్లాడడం



సరికాదన్నారు. దుష్ప్రచారం చేసిన వారిపై పార్టీ వ్యతిరేక విదానాలకు పాల్పడిన వారిపై తక్షనమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన వారిపై అదిష్టానానికి ఫిర్యాదు చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేఖంగా విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయడం పార్టీ గౌరవాన్ని దెబ్బ తీయడమేనని అన్నారు. మార్కెట్ పదవులలో చొప్పదండి పట్టనానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. కేవలం దళిత ఎమ్మెల్యే అనే కారణంతోనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసిన వారంతా ఎమ్మెల్యే ఇచ్చిన పదవులను అనుభవించిన వారేనని అన్నారు. పార్టీ అంతర్గాత విషయాలను బహిరంగంగా వ్యక్తపరచడం పార్టీని దిక్కరించడమేనని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖమంత్రి కెటి రామరావుకు ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు, టిఆర్ఎస్‌పార్టీ జిల్లా అద్యక్షులు జి. రామకృష్ణరావుకు ఫిర్యాదు చేస్తానని అన్నారు. వారిపై అందోళన తీసుకోకుంటే దళిత సంఘాల అద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వడ్లూరి వెంకటస్వామి, వడ్లూరి శ్రీనివాస్, కోదాటి రాజయ్య, తాండ్ర లోక, చిలుక రాజు, కాటం రాములు, మాచర్ల అంజయ్య, కొలపురి ప్రభాకర్, వడ్లూరి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

**హుజూరాబాద్, ప్రభాతవార్త :**

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం సాధించడం పట్ల హుజూరాబాద్ టిఆర్ఎస్ పార్టీ సంబరాలు నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరా్త వద్ద టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 11666 ఓట్ల మెజారిటితో విజయం సాధించారన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా టిఆర్ఎస్ వైపు ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు కళ్ళపల్లి రమాదేవి, కెసిరెడ్డి



లావణ్య, మారెపల్లి సుశీల, తాళ్ళపల్లి శ్రీనివాస్, నాయకులు గందె శ్రీనివాస్, ఇరుమల్ల సురేందర్‌రెడ్డి, దండ విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**– సైదాపూర్‌లో...**

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల టిఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలో టపాసులు కాల్చి, టిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రావుల శ్రీధర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్ విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్లా వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తిని కాపాడుకునేందుకు ఉద్యమం చేస్తాం

**కోరుట్ల, ప్రభాతవార్త**

స్వర్ణకారుల కులవృత్తిని కాపాడుకునేందుకు అన్ని కులవృత్తుల సంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఉద్యమం చేసి తమ కుల వృత్తులను కాపాడుకుంటామని రాష్ట్ర నాయకులు నారోజి రామేశ్వరచారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జగన్నాథంలు అన్నారు. జ్యువెల్లరీ షాపుకు అనుమతి ఇవ్వకుండా కాపాడాలని కోరుతూ గత 8రోజుల నుండి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద చేపడుతున్న దీక్ష మద్దతు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కోరుట్లలో కార్పోరేట్ స్థాయిలో జ్యువెల్లరి షాపు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. స్థానిక ఎమె ్మల్యే, కలెక్టర్, పోలీసులు, మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులంతా స్వర్ణకారులకు మద్దతుగా ఉంటూ ఆ జ్యువెల్లరీ షాపు నిర్వాహకులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకు కలుపుకొని కోరుట్లలో లక్ష మందితో సభ నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉదృతం చేసా మన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో శ్రీకాంతచారితో 580మంది స్వర్ణకారులు చనిపోయారన్నాని, ఇటీవల అప్పుల బాధతో జగిత్యాలకు చెందిన ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పటికే కుల వృత్తులు నష్టపోయి రోడ్డున పడుతుంటే కార్పోరేట్ దుకాణాలకు అనుమతులు ఇవ్వడంతో స్వర్ణకార కుటుంబ సభ్యులు వీధినపడే అవకాశం ఉందన్నారు. కుల వృత్తుల సంక్షేమానికి స్థానిక ఎమె ్మల్యే చొరువ తీసుకొని తమకు భరోసా



కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహాచారి, కన్నెకంటి సత్యం, కనపర్తి సత్యనారాయణ, ముల్తోజీ శ్రీనివాస్, మహేష్, ఇందూరి ప్రసాద్, బెజ్జారపు చందు, శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, రాజు, శ్రీనివాస్, రమేష్, రాంప్రసాద్, శ్యాంసుందర్, నరేష్, శ్రీనివాస్, వెంకటరమణ, గిరిధీన్, విద్యాసాగర్, శ్రీకాంత్, చక్రపాణి, నరేష్, గోవర్ధన్, ఉదయ్‌శర్మ, మహేష్, లవణ్, సాయకృష్ణ, మోహన్, వెంకటేష్, గుణశేఖర్, వ్యాపార, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి**

**సైదాపూర్, ప్రభాతవార్త :**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సైదాపూర్, జాగిర్‌పల్లి, రామంచంద్రపూర్, ఎలాబోతారం, రాములపల్లి, ఎల్లంపల్లి, గుజ్జులపల్లి, గొడిశాల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతను పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలాబోతారం సర్పంచ్ మ్యాకల శిరీష, రాంచంద్రపూర్ సర్పంచ్ రేగుల సుమలత, ఎల్లంపల్లి సర్పంచ్ గుండేటి సునిత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, దిశ కమిటి మెంబర్ ఒరుగంటి దేవేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సునీల్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండల హబ్సిపూర్ గ్రామ టీఆర్ఎస్ యూత్ నాయకులు సునీల్ జగిత్యాల పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## ఉప ఎన్నికల్లో విజయం పట్ల సంబురాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు గానూ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో, ప్రధాన కూడళ్లలో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నం అనీల్ మాట్లాడుతూ ఈ విజయం బీఆర్ఎస్ పార్టీ తొలి విజయంగా భావిస్తూ దేశవ్యాప్తంగా ఇదే ప్రభంజనాన్ని కొనసాగించే విధంగా కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ముజాఫర్ అహ్మద్, నాయకులు వినోద్, అతిక్, సనావొద్దీన్, రహీం తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలని మట్టికరిపించి విజయం సాధించనటువంటి మన బీఆర్ఎస్ పార్టీ విజయోత్సవ సంబురాలు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంబురాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ స్థాయిలో విజయం కోసం ఇది ప్రారంభం మాత్రమేనని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అమలు చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నాంపల్లి లింబాద్రి, ఫ్యాక్స్ చైర్మెన్ దేవరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోరుట్ల వార్త**

## స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని వెంకటాపూర్ గుట్ట ప్రాంతంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అదివారం రోజన నిత్యహోమం, డోలోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్య క్రమంలో ఎంపీపీ తోట నారాయణ,సర్పంచ్ తోట శారదలింగారెడ్డి,అలయ కటుకం చైర్మెన్ రాజేష్ ఈవో విక్రం,అలయకమిటి సభ్యులు విఠల రవీంధర్‌రెడ్డి, వెంకటేష్, చంద్రశేఖర్, గంగారం, వెంకటేష్, వెంకట రాములు,హరీష్,రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేపపిల్లల పంపిణి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని మోహన్ రావుపేట గ్రామంలో చిలుక చెరువులో సర్పంచ్ సరికెల్లా మల్లారెడ్డి ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల అభివృద్ధి సంక్షేమం కోసం ఉచిత చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు అశోక్,భీమయ్య,సంఘ సభ్యులు కామని రాజేష్,వెంకటేష్,శశి,నరేష్,మహేష్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మునుగోడు ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలుపుతో టిఆర్ఎస్ నాయకులు పెగడపల్లి మండల కేంద్రంలో ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఉప్పులంచ లక్ష్మణ్, ఇస్లావత్ రవి నాయక్, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, ఇరుగురాల ఆనందం, మాదారపు కర్ణాకర్ రావు, వెల్మ సత్యనారయణ రెడ్డి, ప్రశాంత్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, రాజు అంజనేయులు, సొల్లేటి సంతోష్, నగావత్ తిరుపతి నాయక్, మడిగల తిరుపతి, షేక్‌షఖీల్, బొమ్మెన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 1973-75వ సంవత్సరంలో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. చిన్ననాటి అనుభవాలను, ఆనందాలను, బాధలను పంచుకొని ఒకరికి ఒకరు భరోసా నిలుస్తామని హామి ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మేడి కిషన్, వనపర్తి లింగయ్య, ఆంజనేయులు, మూర్తి, నరేష్, మురళి, విశ్వనాథం, ఛత్రపలి, సత్యనారాయణ, మహదేవ్, అశోక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## పోచమ్మదేవాలయం పరిసరాల్లో
# పిచ్చిమొక్కల తొలగింపు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణ శివారులోని పోచమ్మదేవాలయం వద్ద చుట్టుపక్కల ఉన్న పిచ్చిమొక్కలను ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది తొలగించారు. మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ఆదేశాల మేరకు పోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలను తొలగించి భక్తులకు ఇబ్బ ందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉండటంతో భక్తులకు ఇబ్బంది కరంగా మారటంతో వీటిని తొలగించి శుభ్రం చేయటం జరిగిందని ఆయన తెలిపారు.

# టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిపై 10 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించగా గొల్లపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, ముస్కు కిష్టారెడ్డి, అశోక్‌రావు, రాపల్లి సర్పంచ్ తాడూరు నల్ల శ్యామ్, మ్యాదరి రమేష్, పొనగంటి రాజరత్నం, సూరమల్ల సతీష్, తూర్పటి అంజి, సత్యనారాయణ, రమేష్, మైపాల్‌రెడ్డి, లక్ష్మణ్, నరేష్, మాజీ ఖాన్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన నల్ల పుట్టినరోజు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల న్లల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. మండల కేంద్రంలో నల్ల యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా మండల కేంద్రంలోని పలువురు వికలాంగులకు ట్రై సైకిల్‌లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రానున్న రోజులలో నల్ల మనోహర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రానున్న రోజులలో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేఎస్టీయూహెచ్ జాక్ స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్‌పటేల్, నల్ల యువసేన మండల అధ్యక్షులు సువర్ణ బిట్టు, లక్ష్మన్‌రెడ్డి, చందర్రావు, వాయుపుత్ర ఆటో యూనియన్ అధ్యక్షులు చాంద్, అల్లం శంకర్, సాదిక్, మారుడుగొండ అభిలాష్, గణేష్, ఆకుల కుమార్, ఆటో యూనియన్ నాయకులు కార్మిక సంఘం నాయకులు, యువకులు నల్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషిచేద్దాం

## టిఆర్టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించుటకు ఉద్యమ పంతలో కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రలోని టీచర్స్ భవన్‌లో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్ధరణకు వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం, అదే కోణంలో రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్




వంటి రాష్ట్రాల్లో పాత పెన్షన్ అమలుచేయడం జరిగిందన్నారు. ఎన్నికల నాటికి మన రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ పునరుద్ధరణకు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఒప్పించి అమలుకు కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ఏడు సంవత్స రాలుగా పదోన్నతులు లేని పరిస్థితిల్లో పాఠశాలలు గుణా త్మక విద్యను అందుకో లేకపోతు న్నావని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఉపా ధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో స్కావెంజర్ల సమస్య, పాఠశాల గ్రాంట్ లేక పోవడం వంటి కారణాలతో పాఠశాల నిర్వహణ భారంగా మారిందని పేర్కొన్నారు. 317 ఉత్తర్వులు కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజబింకార్ గోవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు నాయిని విజయా నందరావు, బొల్లె చిన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి గంగుల రణదీర్, బీమా పవన్‌కుమార్, రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా బాధ్యతలు జిల్లా కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## "క్రీస్తు వెలుగు ఫౌండేషన్"
# రూ.10 వేలు ఆర్థికసాయం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



"జీసస్ మెర్సిఫుల్ హోమ్ మినిస్ట్రీస్" లక్ష్మిపూర్ వారి ఆధ్వర్యంలో క్రీస్తు వెలుగు ఫౌండేషన్ వారు లక్ష్మిపూర్‌లో ఉన్న చిర్ర ప్రశాంత్ అనారోగ్య పరిస్థితి సమాచారాన్ని తెలుసుకొని చిర్ర ప్రశాంత్‌కు మెరుగైన చికిత్స నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని వారి తల్లిదండ్రులకు అందించారు. ఈ ఆర్థికసాయాన్ని అందించిన క్రీస్తు వెలుగు ఫౌండేషన్ వారికి ప్రశాంత్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అరుణ-జాన్, చర్చ్ సంఘ సభ్యులు, సర్పంచ్ చెరుకు జాన్, నక్క సురేష్, మోతె రవి, నాతర్ల శ్రీనివాస్, నక్క రాకేష్, కొత్తూరి శ్రీనివాస్, కొత్తూరి కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, జడ్పిటిసి బి.సుధారాణి ఆధివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమురయ్య, ఎంపిటిసి సప్ప జ్యోతి రాజు, ఉపసర్పంచ్ పుదరి రాజేంధర్, కుమ్మరి వెంకటేష్, జూపాక కుమార్, పదిరా నారాయణరావు, కునమల్ల లింగయ్య, బొగే రాజయ్య, అలుగునూరి సత్యం, బొరె శంకరయ్య, మూగల సత్యం, గుండా జగదీష్, తిరుమల చారి, ఇప్పల లచ్చయ్య, పొడేటి రవి, తాళ్లపల్లి లక్ష్మణ్, కొప్పుల రవీంధర్, ఎపియం చంద్రకళ, నక్క మురళి, వివో కుమ్మరి సునీత తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సమితి పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కురుమ యువ చైతన్య సమితి పోస్టర్‌ను ఆదివారం కౌన్సిలర్ కోరే గంగమల్లు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఇంచార్జి దయాల మహేష్ కురుమ, జగిత్యాల పట్టణ ఇంచార్జిలు చెట్టె మహేంధర్ కురుమ, పుల్ల మహేష్ కురుమ, కేవైసిఎస్ నాయకులు దైవాల రాజ్‌కుమార్ కురుమ, దయాల రంజిత్ కురుమ, చిగుర్ల భగవాన్ కురుమ, జగిత్యాల కురుమ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి సమర్ధించుకోవడం సరికాదు

## బిజెపి దళితమోర్చా మండల అధ్యక్షులు తరాల మహేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గత మూడు రోజుల క్రితం ముఖ్య మంత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను చేయిపట్టి లాగి అసహనం వ్యక్తం చేస్తూ వేదికపై అవమానిస్తే దాన్ని మంత్రి కెసిఆర్ తనకు తండ్రి లాంటివాడని సమర్ధించుకోవడం సిగ్గుచేటని బిజెపిదళితమోర్చా మండల అధ్యక్షులు తరాల మహేష్ విమర్శించారు. తెలంగాణ ఏర్పడితే తొలి ముఖ్యమంత్రి దళితుడే అని దళితులకు మూడెకరాల భూమి పంపిణీ అని, దళితులకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తానని రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలల్లోగా 17 లక్షలత దళిత కుటుంబాలకు దళిబంధు 10 లక్షల చొప్పున అందజేస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్‌కు కెసిఆర్ తండ్రి లాంటి వాడు కాబట్టే ప్రశ్నించడం లేదా అని అన్నారు. తెలంగాణ దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళితమోర్చా మండల ప్రదాన కార్యదర్శి కొడిపెల్లి విష్ణు, కోశాధికారి భోగే సాయి, సుద్దాల విజయ్, కంటే జస్వంత్, సాయికుమార్, వంశీ పాల్గొన్నారు.

## బీర్‌పూర్‌లో టిఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిపై 10 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించగా, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు బీర్‌పూర్ మండలంలోని టిఆర్ఎస్ నాయకులు ఆదివారం టపాకాయలు పేల్చి, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్‌లు మైపాల్‌రెడ్డి, రెక్కల ప్రభాకర్, ఏసు. మరియా, రాజేశం, శిల్పా రమేష్, నరేంధర్, ఎంపిటిసిలు, నారపాక రమేష్, సుశీల్, టిఆర్ఎస్ శ్రేణులు దోసరపు బుచ్చన్న, ముక్క శంకర్, శీలం రమేష్, గంగాధర్, వడ్డూరి తిరుపతి, చుక్క రమేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ గెలుపుపై సంబరాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుపై ఆదివారం ఎలిగేడు మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సీట్లను పంపించేసి సంబరాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లడం వల్లే మునుగోడు ప్రజలు టిఆర్ఎస్‌ను గెలిపించారన్నారు. ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య, ఎలిగేడు సింగిల్విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచి బూర్ల సింధుజ మాడ కొండల్ రెడ్డి, ఎల్లయ్యయాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రామిరెడ్డి, నాయకులు పోచయ్య, దూడ వీరేశం, కో ఆప్షన్ సభ్యుడు ఎండి కలియుగతో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# మెటుపల్లి వార్త

## బాధితున్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తుమ్మల సదయ్యకు ఇటీవల కంటి శస్త్ర చికిత్స జరుగగా ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆదివారం బాధితున్ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వార్డు సభ్యుడు ఆకోజు అశోక్, కొట్టె ఉపేందర్, మూగ రజిత రవి, బైరి రాజు, నాయకులు లక్కం ప్రభాకర్, తోడేటి శశికుమార్, చొప్పరి ఓదెలు, ముక్కెర రాజు, యూత్ నాయకులు చొప్పరి సదయ్య, వీరగో అంజి తదితరులున్నారు.

## నేడు మూడు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**- ఎపిఎం పద్మ**

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

ముత్తారం మండలంలోని హరిపురం, మైదంబండ, మచ్చుపేట గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఎపిఎం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధుల సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>



ఇబ్రహీంపట్నం మండలంలో రుక్సానా నర్సింగ్ మెమోరియల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన దంత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. మెట్‌పల్లి డెంటల్ క్లినిక్ వైద్యులు డా.ముస్తాక్ ఆహ్మద్ 81 మందికి దంత పరీక్షలు చేసి మందులు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత, ఎంపిటిసి తిమ్మని రాములు, మహ్మద్ యాసిన్, కాలేరి రుక్మజి అబ్దుల్ ఆజీజ్, దశగౌడ్, అబుల్ సిరాజ్, రాజరెడ్డి, అబ్దుల్ గఫూర్, తిమ్మని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సంక్షేమ పథకాలే టిఆర్‌ఎస్‌ను గెలిపించాయి

<u>ఎలిగేడు,ప్రభాతవార్త :</u>



తెలంగాణ ముఖ్యమంత్రికి చంద్రశేఖరరావు అమూల్ చేస్తున్న పలు సంక్షేమ పథకాల వల్లే లబ్ధిపొందిన మునుగోడు ప్రజలు టిఆర్ఎస్‌కి పట్టం కట్టారని టిఆర్ఎస్ నాయకుడు ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి సతీష్ బాబు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ధర్మానికి అధర్మానికి జరిగిన మునుగోడు ఎన్నికల్లో మునుగోడు ప్రజలు ధర్మం వైపు నిలిచారని అన్నారు.రాబోయే కాలంలో దేశ రాజకీయల్లో టిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు.

# టిఆర్ఎస్ గెలుపు పట్ల టిఆర్ఎస్ నేతలు టపాసులు కాల్చి సంబరాలు

<u>తంగళపల్లి, ప్రభాతవార్త :</u>



మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు సాధించడం పట్ల తంగళపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ పడగల మానస రాజు ఆధ్వర్యంలో మండల టిఆర్ఎస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించిన మునుగోడు ప్రజలకు తంగళపల్లి మండలం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఎప్పుడూ టిఆర్ ఎస్ పార్టీనే ఆదరిస్తారని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీలు కోడి అంతయ్య, కుంటయ్య, దుర్గ ప్రసాద్, ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, పద్మ నగర్ సర్పంచ్ పోచయ్య, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ సర్పంచ్‌లు కోడం సంధ్యారాణి, అడగట్ల భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్, రెడ్డి పరశురాములు, బండి జగన్, కొత్త సంతోష్, జగత్, నూలుగొండ శ్రీనివాస్, అనిల్‌గౌడ్, మల్లికార్జున్, అరవింద్, భానుమూర్తి, అంజి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హితచింతక్ అభియాన్ పత్రిక ఆవిష్కరణ

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>



మండల కేంద్రంలోని కనకదుర్గాదేవి ఆలయంలో భజరంగ్‌దళ్ విశ్వహిందూ పరిషత్ మండల స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విహెచ్‌పి తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి, విభాగ్ కార్యదర్శి వేపూరి రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముడుపు యాదిరెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ కమిటిలు పూర్తి చేయాలని హితచింతక్ అభియాన్ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు పోహర్ తుకారాం, సభ్యులు గజం రాజు, మర్రి భాస్కర్, కల్లెడ రోహిత్, మనోహరచారి, బండి జైపాల్, కైరా నాగేష్, చిలివేరి నవీన్, ఉదయ్, లక్ష్మారెడ్డి, మణికంఠ, రాకేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, కొమొరెడ్డి కరంచంద్‌లకు ఘన సన్మానం

<u>మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :</u>



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఇట్టి సమావేశానికి మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు, ఆయన కుమారుడు, సుప్రీం కోర్టు న్యాయవాది, యువనేత కొమొరెడ్డి కరంచంద్‌లు ముఖ్య అతిథులుగా హాజరవ్వగా వారిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో నల్ల జన్మదిన వేడుకలు

<u>ఎలిగేడు,ప్రభాతవార్త :</u>



నల్ల ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకల్ని ఆదివారం ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బింగి రాజు,కాశిపాక రవి,ఖంపెల్లి శ్రవణ్,కట్ల ప్రతాప్,గుజ్జుల రంజిత్,మద్దిమల్ల సునీల్,కుడిదల రమేష్,ఇందారపు సతీష్,కవంపల్లి రామస్వామి,కవంపల్లి శంకర్,కవంపల్లి అజయ్,శ్రవణ్,పిట్టల చందు,సురేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఛలో జుక్కల్ ముగింపు సభను విజయవంతం చేయాలి

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న నేపథ్యంలో జుక్కల్‌లో ముగియనున్న తరుణంలో నేడు కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించి రైతుల, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పోరాటంలో ముందుంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ఫ్రెండ్స్ ఛాంపియన్ ట్రోఫి విజేత ముస్లింపుర టీం

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



పట్టణంలో నిర్వహించిన మెట్‌పల్లి ఛాంపియన్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్ విన్నర్‌గా ముస్లింపుర విజేతగా నిలిచింది. గత కొన్ని రోజులుగా మెట్‌పల్లి ఫ్రెండ్స్ ఛాంపియన్స్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 22 టీంలు పాల్గొనగా ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో గాజులపేట్, ముస్లింపుర టీంలు తలపడగా విన్నర్‌గా ముస్లింపుర, రన్నర్‌గా గాజులపేట టీంలు నిలిచాయి. విన్నర్ టీంకు టోర్నమెంట్ నిర్వహకుడు ఖుతుబోద్దీన్ పాషా, ఎండి షాకీర్‌లు విన్నర్ ట్రోఫిని అందజేశారు. రన్నర్ టీంకు ఇబ్రహీం, అజీమ్‌లు ట్రోఫిని అందజేశారు. కాగా మెరుగైన బ్యాటింగ్, బాలింగ్ చేసిన వారికి బెస్ట్ బాలర్, బెస్ట్ బ్యాటర్, మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్ ట్రోఫిలు అందజేశార. ఈ కార్యక్రమంలో వాజిద్ బేగ్, షేక్ సాదక్, ఆలీం, మసూద్, ఆలీ, జాకీర్, ఆఫ్రోజ్, ఆజహార్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు విజయంపై టిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని భారత విగ్రహం వద్ద జడి ్పటిసి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, జీవన్‌టెడ్డి, సురేష్‌రెటడ్డి, బిక్షపతి, ప్రేమ్, నర్సయ్య, అంజి, సతీస్‌లు పాల్గొన్నారు.

## మంథని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అధ్యక్షునిగా సత్యనారాయణ



**మంథని - ప్రభాతవార్త**

మంథని పట్టణంలోని శ్రీపోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటిని ఆదివారం పట్టణంలోని విశ్వబ్రాహ్మణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా స్థానిక కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శిగా మోదుపురం విజయ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన గర్రెపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ మంథని పట్టణంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్మామి దేవాలయం అభివృద్ధికోసం అందరి సహకారంతో ముందుకు పోతామని ఆయన అన్నారు. అదేవిధంగా తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పట్టణంలోని విశ్వ బ్రాహ్మ ణులందరికి ఆయన కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తంగళ్ల పల్లి మధూకర్, గుండోజు ప్రవీణ్ కుమార్, సిరికొండ నాగన్న, వంగల తిరుమలేశ్, బోనాల రవిందర్, ముల్కల రాజశేఖర్, సత్యప్రకాశ్, నాంపల్లి రమేశ్, పురుషోత్తం, కొమురోజు వేణు, సదానందం, ఈశ్వరాచారి, భోగోజు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి

**- మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త :**

తెలంగాణలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని వేములవాడ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాశ్మీర్‌నుంచి కన్యా కుమారి వరకు చేపట్టిన భారత్ జోడో కార్యక్రమం తెలంగాణలో ముగింపు సందర్భంగా రేపు మద్నూర్ మండలం మైసూర్ గ్రామంలో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు వేములవాడ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివెళుతున్నట్లు తెలిపారు. భారతదేశాన్ని ఏకం చేయడమే లక్ష్యంగా దేశంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా, మత ప్రాతిపదికన విడదీసేటటువంటి కార్యక్రమాలను అంతేకాకుండా ప్రశ్నించే గొంతుకలను అణచివేయడానికి సిబిఐ ఈడి ఇలాంటి వాటిని అడ్డుపెట్టుకొని అనేక కార్యక్ర మాలకు పాల్పడుతుందని వ్యాఖ్యా నించారు. పేద బడుగు, బలహీన వర్గాల నడ్డి విరిచే కార్యక్ర మాలను జీఎస్టీ పేరిట పసిపిల్లలు తాగే పాలపైన ఒకటవ తరగతి చదివే చిన్నారులు వాడే పెన్సిల్‌పైన జీఎస్టీతో అడ్డగోలు దోపిడీకి పాల్పడుతుందని, గ్యాస్ సిలీండర్ ధరలు ఆకాశాన్నంటుకున్నాయని ఆరోపించారు. ఇలాంటి ఎన్నో సమస్యలను దేశవ్యాప్తంగా స్వయంగా చూడాలనే గొప్ప ఉద్దేశ్యంతో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో కార్యక్రమం తెలంగాణలో ముగింపు సందర్భంగా ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున హాజరై సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు ముడికె చంద్రశేఖర్, వకుళాభరణం శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, కూరగాయల కొమురయ్య, లింగంపల్లి కిరణ్, అరుణ్‌తేజ్ చారి, తంగేళ్ల గణేష్, కూర దేవయ్య, వరిజ మల్లేశం, కొలకాని రాజు తదితరులు పాల్గొన్నారు.






## టీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**కోనరావుపేట,ప్రభాతవార్త**



మునుగోడులో జరిగిన ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడంతో టీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ విజయం పట్ల నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాల్యాల దేవయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన నమ్మకం పెట్టుకున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలు మోజార్టీతో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించారని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ పాలనలోనే సబండా వర్గాల న్యాయం జరుగుతుందనీ, అందుకే టీఆర్ఎస్ పార్టీ పై ప్రజలు విశ్వాసం చూపుతున్నారని అన్నారు. ఎన్ని దుష్ట శక్తులు ఎదురైనప్పటికి తమ విజయాన్ని అపలేకపోయారని అన్నారు. ఈ సంబరాల్లో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత,సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శయ్య, ప్యాక్స్ చైర్మన్‌లు బండ నర్సయ్యయాదవ్, సంకినేని రామ్మోహన్‌రావు,డైరెక్టర్ దేవయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు పట్ల నాయకుల సంబరాలు

**ఓదెల, ప్రభాత వార్త:**



మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు పట్ల ఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ.... అభివృద్ధి పథకాలను ఏ సిఎం కూడా చేయలేని పని మన సిఎం కేసీఆర్ చేశారని, ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించారని అన్నారు. అదే విధంగా సిఎం స్వయంగా రైతు కాబట్టి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో చేసుకుంటూ పోయాడుకావున అందరూ కూడా టిఆర్ఎస్ వైపు ఉండాలని, అదే విధంగా మునుగోడు ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ తరపున పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్ కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్, సర్పంచ్ కొమురయ్య యాదవ్, ఉప సర్పంచ్ గిరం సాంబమూర్తి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, మద్దూరి కుమారస్వామి, గాలి రాజు, మద్దూరు రాజమల్లు, దయ్యాల సమ్మయ్య, మద్దూరు మల్లయ్య, దయ్యాల మల్లేష్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**చందుర్తి, ప్రభాతవార్త :**

ఈ నెల 12వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. ఆదివారం ఆయన చందుర్తిలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు మెగా లోక్ అదాలత్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుతో జమ్మికుంటలో సంబరాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుతో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. రంగులు చల్లుకుని బాణసంచా పేల్చి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జడ్‌పిటిసి శ్రీరామ్ శ్యాం, ఎంపిపి దొడ్డే మమత, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, టిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, దేశిని కోటి, కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపిటిసిలు యూత్ నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం గ్రామ పంచా యితీ ఆవరణలో కార్తీ కేయ హస్పటల్ జమ్మికుంట వారు నిర్వ హించిన ఉచిత వైద్య శిబిరానికి ఆదివారం విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎముకల, కీళ్ళ ప్రత్యేక వైద్యులు ముక్కా శరత్, ప్రత్యేక వైద్యురాలు ముక్క మౌనిక పాల్గొని వివిధ రకాల రోగాలు కలిగి ఉన్న 200 మందికి ఉచిత వైద్యంతో పాటు మందులు అందజేశారు. కాగా గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి భూమయ్యతో వార్డు సభ్యులు, అంబాల అనిల్‌లు పాల్గొన్నారు.

## మునుగోడు గేలుపు టిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం పై సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అదివారం టిర్ఆర్ఎస్ శ్రేణుల టపాసులు కాల్చి స్వీట్లు పంచుకోని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్ మాట్లాడుతూ టిఆర్ఎస్‌కు మునుగోడు ప్రజలు బిజేపి పార్టికి గుణపాఠం చెప్పారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వలను కూలదోసే కుట్రలు చేస్తున్న బీజేపికి ఓటుతో ప్రజలు బుద్ది చేప్పారు.అభివృద్దికి మునుగోడు ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,బోల్లి రాంమ్మోన్,నాయకులు మ్యాన రవి,సంజీవ్ గౌడ్, శ్రీకాంత్, మనోజ్, మునీర్,కూర శ్రీదర్,కల్లూరి రాజు,మధు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సుంకె

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిదిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన మల్యాల వంశీ పటేల్ హైద్రాబాద్‌లోని ఒక ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్. చేసి ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ మృతుని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఓదార్పునిచ్చారు. ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం కొలిమికుంట సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని గురునానక్ కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడటానికి పాఠశాల యాజమాన్యమేనని ఆరోపించారు.

# జగిత్యాలలో కార్తీకమాస ప్రత్యేక పూజలు

**- జడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్**



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** కార్తీకమాసం దీపారాధనకు పూజలు చేయడానికి మహిళలకు ఎంతో పవిత్రమైన మాసమని జగిత్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో స్ధానిక గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో కార్తీక మాస వనభోజనం కార్యక్రమానికి ప్రజలు తరలివచ్చారు. ఆదివారం రోజు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో నవదుర్గా దేవి అమ్మవారికి సమర్పించిన ఒడిబియ్యాన్ని కార్తీకమాసంలో వన భోజనంను ప్రకృతి ఒడిలో కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని నవదుర్గా సేవా సమితి కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. అమ్మవారి ఆవరణలో దేవి పారాయణం నిర్వహించగా, నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి సమర్పించిన చీరలను స్టాల్స్ ఏర్పాటు, పలు చీరలను వేలం పాటలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్కృతి సంప్రదాయాలకు వేడుక కార్తీకమాసం సందర్భంగా ప్రతియేటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ అమ్మవారిని దర్శించి ఉసిరి చెట్టు వద్ద దీపం వెలిగించి భక్తులతో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పండితులు బ్రహ్మశ్రీ తిగుళ్ల విష్ణుశర్మ, తెరాస పట్టణ కార్యదర్శి ఆనంత్‌రావు, కౌన్సిలర్లు లతబాలె శంకర్, కూతురు రాజేశ్, శేఖర్, చెట్పల్లి సుధాకర్, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సింగరేణి సామగ్రి పట్టుకున్న ఎస్ఎంపిసి సిబ్బంది

**- పోలీస్‌స్టేషన్‌కు అప్పగింత - ప్రత్యేక నిఘాతో పట్టివేత:ఎస్ఎస్ఓ**



**రామగిరి, నవంబర్06, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాకు సంబంధించిన నూతన సామగ్రిని ఓ ఆటోలో మంథని పెద్దపల్లి ప్రధాన రోడ్డు నుంచి తరలింస్తున్న క్రమంలో గమనించి సింగరేణి ఎస్ఎంపిసి ప్రత్యేక సిబ్బంది నిఘాతో ఆదివారం మధ్యహ్నాం పట్టుకున్నారని ఎస్ఎస్ఓ లక్ష్మినారాయణ తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని గల ఓసిపిలు1,2 ఏపిఎలో వినియోగించే నూతన పరికాలు 12పిక్కులు, అండర్ గ్రౌండ్‌లో వినియోగించే తూపాకి బిట్టులు, విధ్యుత్ సరఫరాకు వినియోగించే 10కిలోల కాపర్ వైర్, 47రోలర్లు తదితర మొత్తం రూ.97 వేల విలువ గల వస్తువులను ఆటోలో తరలిస్తున్న క్రమంలో సింగరేణి ఎస్ఎంపిసి ప్రత్యేక సిబ్బంది జి.రాజేందర్, అగ్గి నాగరాజు, వి.తిరుపతి రెడ్డి, ఎం.సుధాకర్, పొన్నం సదయ్యలు ఓసిపి2 గని ప్రాంతంలో గల మంథని పెద్దపల్లి ప్రధాన రోడ్డుపై మధ్యాహ్నాం గమనించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఆటోను వెంబడించి కల్వచర్ల గ్రామ పరిధిలో పట్టకోవడంతో అందులో ఉన్న వ్యక్తి ఆటోను వదిలేసి పరిపోయాడిని చేప్పారు. ఈ క్రమంలో వ్యక్తి వేంట వెంబడిచగా తప్పిచుకోవడం జరిగిందని సింగరేణి ఎస్ఎంపిసి ప్రత్యేక సిబ్బంది, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ తెలిపారు. అదే విధంగా పట్టుకున్న ఆటోను అందులో ఉన్న సామగ్రిని రామగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో పాటు బేగంపేట్ గ్రామంకు చెందిన ఊర శంకర్‌పై ఫిర్యాధు చేయడం జరిగిందని తెలిపారు. కాగా దీనిపై రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్‌ను వివరణ అడుగగా సింగరేణి ఎస్ఎంపిసి వారు ఇచ్చిన ఫిర్యాధుతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# కార్డు వచ్చింది.... పేరు పోయింది

సిరిసిల్ల, ప్రభాతవార్త : సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలో అర్హులైన వృద్దులు ఆసరా కోసం ఆశగా ఎదురుచూసిన వారికి తీవ్ర నిరాశే ఎదురైంది. పింఛన్ గర్తింపు కార్డులు ఇవ్వడంతో సంతోషించిన ఆసరా పింఛన్ లబ్ధిదారులు తర్వాత మళ్లీ తుది జాబితాలో పేరు తొలగించారని చెప్పడంతో తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. సిరిసిల్ల మున్సిపల్ ఆఫీసులో ఇప్పటి వరకు 1876 మంది అన్ని రకాల పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. సిరిసిల్లలో ఇప్పటి వరకు అర్హులైన వారికి అందుతున్న పెన్షన్లు ఈ విధంగా ఉన్నాయి... వయో వృద్దుల పింఛన్లు 3643 మంది, వితంతు పింఛన్లు 3782, దివ్యాంగుల పింఛన్లు 1427, గీతా కార్మికుల పింఛన్లు 116, చేనేత కార్మికుల పింఛన్లు 2773, ఒంటరి మహిళ పింఛన్లు 216, బీడీ కార్మికుల పింఛన్లు 10036 మందికి ప్రభుత్వం నుంచి ఆసరా పింఛన్లు అందుతున్నాయి. ప్రభుత్వం ఆగస్టు నెలలో అందరికీ పింఛన్లు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన వారికి సిరిసిల్ల పట్టణంలో 800 మందికి కొత్తగా మంజూరు చేశారు. అందులో నుండి సుమారు 100 మంది వరకు పింఛన్ కార్డులు ఇచ్చిన వారి పేర్లు తొలగించారు. ఆసరా పింఛన్ కోసం ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులకు మంజూరు అయింది. ఇతర కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్దంగా ఒకే ఇంట్లో రెండు మూడు పింఛన్లు వచ్చాయి. మరికొన్ని చోట్ల చనిపోయిన వారి పేర్లు జాబితాలో చోటు చేసుకున్నాయి. అనర్హులకు ఆసరా అందుతుండగా అర్హులైన పేద వృద్దులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఒంటరి మహిళ, వితంతు మహిళలు అయిన లబ్ధిదారులు నష్టపోవాల్సిన పరిస్థితులు ఎవరి వల్ల ఏర్పడ్డాయి. గత ఎన్నికల హామీల మేరకు వయోవృద్దుల పింఛన్ వయస్సు 57 సంవత్సరాలకు కుదించారు. దివ్యాంగులు, చేనేత, బీడీ కార్మికులు, ఇతరత్రా కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు అధికారులు తీసుకుంటున్నారు. కొత్తగా పింఛన్ పొందాలనుకునే వారు మీసేవా ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో అర్హులతో పాటు అనర్హులైన వారు కూడా దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో మొత్తం మంది 1876 లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. 2022 సెప్టెంబర్ వరకు 329 పింఛన్ల తర్వాత నెల నుండి ఈ నెల వరకు 398 దరఖాస్తుదారులు అర్హత పొందారని అధికారులు తెలిపారు. నిజానికి ఆసరా ఫించన్ దరఖాస్తు చేసుకున్న తర్వాత సదరు లబ్ధిదారులకు అన్ని అర్హతలు ఉన్నాయని వివరాలు తెలుసుకునేందుకు ముందు విచారణ చేపట్టాల్సి ఉంది కానీ ఇక్కడ మాత్రం ఎలాంటి విచారణ జరపకుండానే దరఖాస్తు చేసుకున్న వారిని కొంతమంది పేర్లు తొలగించి మరికొంత మందికి ఆమోదం తెలపడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**పరకాల రవి : గీత కార్మికుడు**



తనకు ఇచ్చిన గుర్తింపు కార్డు చూపిస్తున్న ఈయన పేరు పరకాల రవి. సిరిసిల్ల పట్టణం రెడ్డివాడకు చెందిన తనకు పింఛన్ మంజూరు అయిందని కార్డు అప్పగించిన అధికారులు తర్వాత పింఛన్ జాబితాలో తన పేరు తొలగించడంతో సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి వచ్చానని ఆవేదనతో తెలిపారు. అన్ని అర్హతలు ఉన్నా తన పేరు తొలగించడంపై ఆవేదన వ్యక్_ం చేశాడు. అధికారులు పరిశీలించి తనకు పింఛన్ వచ్చే విధంగా చూడాలని వేడుకుంటున్నాడు.

## టీబీ వ్యాధిగ్రస్థులకు అండగా నిలువాలి : డాక్టర్ రాజేశం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** టీబీ వ్యాధిగ్రస్థులు అండగా నిలువాలని రాష్ట్ర క్షయ నివారణ అధికారి డాక్టర్ ఆడెపు రాజేశం అన్నారు. టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా మండలంలోని పైడిమడుగులో క్షయ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ మందులు ప్రభుత్వం నుండి ఉచితంగా ఇస్తున్నట్లే, రోగులకు పౌష్టిహాకారం ఇచ్చేందుకు దాతలు ముందుకు రావాలని, ఇందులో భాగంగా తన స్వంత ఊరు పైడిమడుగు గ్రామాన్ని దత్తత తీసుకొని ఇక్కడున్న వ్యాధిగ్రస్థులందరికీ తానే నిక్షయమిత్రగా ముందుంటానని తెలిపారు. ప్రజాప్రతినిధులు, సామాజిక సేవలుకు ముందుకు వచ్చి వ్యాధిగ్రస్థులకు చేయూత నివాల్వలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమ్మాబీమారెడ్డి, ఎంపీటీసీ గడికొప్పుల గోపాల్, సింగిల్‌విండో చైర్మెన్ జగన్మోహన్‌రావు, హెచ్ఈఓ రాంమోహన్, సూపర్‌వైజర్ శంకర్, నాగభూషణం, ధనుంజయ్, డీపీపీఎం హరీష్, టీబీ సూపర్‌వైజర్ రియాజ్, ఇమ్రాన్, సంగీత, సిబ్బంది మంజుల, ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా లోక్ ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎస్ఐ రమాకాంత్**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రమాకాంత్ కోరారు. ఆదివారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల న్యాయ సేవా సంస్థల పర్యవేక్షణలో ఈ నెల 12న మెగా లోక్ అదాలత్‌ను నిర్వహిస్తారని అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు మెగా అదాలత్‌ను వినియోగించుకునేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగహన కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగా బహరింగ ప్రదేశాల్లో మధ్యం సేవించడం, ఫ్రి లిటిగేషన్ కేసులు, వివాహ,కుటుంబ తగాదాలు,ఇసుక కేసులు,రోడ్డు ప్రమాద కేసులు,చెక్ బౌన్స్ కేసులు, చిట్‌ఫండ్, రాజీ పడదగిన కేసులను ఇందులో పరిష్కారం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మద్యం సేవించి, వాహనాలు నడిపి పట్టుపడిన కేసులు పరిష్కరించుకునేందుకు ఈ నెల 7 నుంచి 12 వ వరకు వినియోగించుకోవాలన్నారు. ఏమైనా సందేహాలుంటే తమ కోర్టు కానిస్టేబుల్ మోహన్‌ను సెల్‌లో 9441733170లో సంప్రదించాలనీ ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు.

## భారత్ జోడో యాత్రలో ఊట్ల



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** భారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాందీ చేపట్టిన జోడో యాత్ర హైదరాబాద్‌లో భాగంగా రాహుల్‌గాంధీ, రాష్ట్ర చీఫ్ రేవంత్‌రెడ్డితో మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించాలి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** రైతులు తాము పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్ధతు ధర పొందాలని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, మహాత్మ నగర్‌లో ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. రైతులకు మద్ధతు ధర అందించేందకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్ధతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, కేతిరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి తిరుపతి రెడ్డి, కో ఆప్షన్ తాజోద్దీన్, వార్డు సభ్యులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే అవసరం

మంథని - ప్రభాతవార్త



ఆత్మరక్షణ కోసం కరాటే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవసరమని షిటోరియా కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య అన్నారు. ఆదివారం స్తానిక గ్రౌండ్‌లో నిర్వహించిన బెల్టు పరీక్షల్లో పలువురు విద్యార్థులకు బెల్టులను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి ప్రతిభను ఆధారంగా వారికి బ్లాక్ బెల్టు, బ్రౌన్‌బెల్టు, బ్లూబెల్టు, గ్రీన్‌బెల్టు, ఆరెంజ్ బెల్టు, ఎల్లో బెల్టు అందించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జామినర్‌గా తెలంగాణ ఛీఫ్ టి. పాపాయ్య, సీనియర్ కరాటే మాస్టర్ సంపత్, రెడ్డి తెలంగాణ వర్కింగ్ ప్రసిడెంట్ గుంటపల్లి సమ్మయ్య, ఇన్స్‌స్టక్టర్లు ఎం.హాసిని, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో
# ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రములో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. జమ్మికుంట పట్టణంలో ఆదిత్య మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాదాపు 180 మంది నిరుపేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ సంధ్య, ఆదిత్య మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

చందుర్తి, ప్రభాతవార్త :

విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చందుర్తి ఎస్సీ సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి అన్నారు. ఆదివారం రోజున సంక్షేమ గృహంలో విద్యార్థులకు చికెన్ బిర్యానీ అందించారు. విద్యార్థులు సంక్షేమ వసతి గృహంలోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం అల్పాహారం, పాలు, రాత్రి పండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఉచిత పాఠ్య పుస్తకాలను కూడా అందించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా పేదల నాయకుడు నల్ల మనోహార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి - ప్రభాతవార్త




బడుగుబలహీన వర్గాలవారికి ఏలాంటి ఆపద వచ్చినా నేనున్నాని ముందుకు వచ్చి వారికి అన్ని విధాలుగా సహాయసహాకారాలు అందించే టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహార్‌రెడ్డి జన్మది నోత్సావాన్ని ఆదివారం పెద్దపల్లిలో నల్ల యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. స్థానిక జెండాచౌరస్తాలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువసేన నాయకులు మాట్లాడుతూ నియోజ వర్గంలోని పేదలకు ఏలాంటి ఆపద వచ్చినా ఆదుకునే నల్ల మనోహార్‌రెడ్డి రానున్న రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యునిగా ప్రజలు చూడటానికి ఊవ్విళ్లురుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు వెంకన్న లింగ మూర్తి, నల్ల యువసేన నాయకులు పాటకుల అనిల్, కొము ్మ సతీష్‌యాదవ్, ఎస్‌కె బషీర్, రఫీక్, రమేశ్, అరుణ్, ఆర్మాన్, రవితేజ, రాజు సైలాని, రాంప్రసాద్, రాకేశ్, సందీప్, వంశీ, అంజీ, సాయితేజతో పాటు ఆటోయూనియన్, కార్మిక సంఘం నాయకులు, నల్ల అభిమానులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రిని అడ్డుకుంటాం

**- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్**
**- జాబ్స్ మాఫియాపై క్రిమినల్ కేసులు పెట్టాలి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 12వ తేదీన రామగుండం ఎరువుల కర్మాగారంను జాతికి అంకితం చేయడానికి వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సహాయ కార్యదర్శి గోషిక మోహన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్ పేర్కొన్నారు. పాత ఎరువుల కర్మాగారంలో ఉన్న ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు ఇవ్వ డంలో లక్షలాది రూపా యలు వసూలు చేసిన దళా రులపై చర్యలు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగాల పేర దాదాపు 30 కోట్ల రూపాయల కుంభ కోణం జరిగిందని అన్నారు. దళారుల నుంచి పైసలు వసూలు చేసి మోసపోయిన అమాయక కార్మికులకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అమాయక కార్మికులను మోసం చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి న్యాయం చేయడంలో విఫలం చెందుతున్నాయని వారు ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి దళారుల నుంచి పైసలు వసూలు చేసి మోసపోయిన కార్మికులకు చెల్లించాలని, అక్రమంగా పైసలు వసూలు చేసిన దళారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, మద్దెల దినేష్, తొడుపునూరి రమేష్ కుమార్, శనిగరపు చంద్రశేఖర్, మార్కాపూరి సూర్య, రేణికుంట్ల ప్రీతం, శనిగరపు తిరుమల, వై.లెనిన్, అబ్దుల్ కరీం తదితరులున్నారు.

## 4లక్షల రూపాయల ఎల్వోసి అందజేసిన జగిత్యాల
# ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామనికి చెందిన అల్లెపు నరేష్ రెండు కాళ్లు లేక భాదపడుతుండగా వారి ఆర్థిక పరిస్థితిని గ్రామ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్‌లో కృత్రిమ కాలు ఏర్పాటు నిమిత్తం 4 లక్షల రూపాయల ఎల్వోసిని ఆదివారం నరేష్ కుటుంబ సభ్యులకి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్ర మంలో రైతుబంధు మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి, నాయకులు గంగాధర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధికి పట్టెం కట్టిన ఓటర్లు

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్రంలో అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన మునుగోడు ఎన్నికలలో ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు చేసిన అభి వృద్ధిని చూసి ఓటర్లు పట్టెం కట్టారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాదించడంతో ఎమ్మెల్యే రవిశంకర్ స్పందించి మాట్లాడారు. మునుగోడు ప్రజలు సంక్షేమానికి పట్టెం కట్టారని వారి సేవలను మర్చిపోలేమని తెలిపారు. రాష్ట్ర ఐటి శాఖమంత్రి మునుగోడు ఎన్నికలలో ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించిన సందర్భంగా చూపిన చోరువతో ఆయనకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో దేశ ప్రధానిగా కె. చంద్రశేఖర్‌రావు, రాష్ట్రముఖ్యమంత్రిగా కె.టి. రామరావు బాధ్యతలు తీసుకోవడం తధ్యమని ప్రజలు వీరికే పట్టెం కట్టబెడతారని అన్నారు.

## చదువులమ్మ చెట్టు నీడలో
# కలుసుకున్నారు

**1987-88 సంవత్సర పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిన్నప్పుడు విద్యా బుద్దులు, క్రమశిక్షణ, మంచి నడవడి నేర్పిన బాల్యకాల గురువులను ఘనంగా సన్మానించుకున్నారు పూర్వ విద్యార్థులు. 1987-88వ సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని తాము చదువుకున్న చిగురుమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం రోజున జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను శాల్వతో సన్మానించి, మెమెంటోతో సత్కరించారు. నాటి బాల్యకాల తరగతుల్లోని స్మృతులను గుర్తుకు చేసుకున్నారు. నాటి ప్రధానోపాధ్యాయులు జీ కిషన్‌రావ్ మాట్లాడుతూ బాల్యకాలంలో ఎవరైతే శ్రద్ధతో విద్యను అభ్యసిస్తారో వారు గొప్ప స్థాయిలోకి వస్తారని అన్నారు. అలాగే నలుగురికి సహాయపడే వృత్తిలో కొన సాగాలని, పూర్వవిద్యార్థులు సమాజ సేవలో ముందుండాలని పిలుపు నిచ్చారు. 87-88 బ్యాచ్‌లో వివిధ రంగాల్లో ఉద్యోగాలు, వృత్తుల్లో కొనసాగుతున్న విద్యా ర్థులను ప్రత్యేకంగా అభి నందించారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిపించాలని కిషన్‌రావ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పన్యాల భూపతిరెడ్డి, లక్ష్మి నారాయణ, మాధవరెడ్డి, నర్సింగా రావ్, నర్సింహారెడ్డిలతో బాటుగా పూర్వ విద్యార్థులు ఆకవరంమఠం శివప్రసాద్, నిలిగొండ రమేష్, ఉల్లెంగుల తిరుపతి, కొత్త దేవేందర్‌రెడ్డి, లక్ష్మి, అనిత, సుజాత, భాస్కర్‌రెడ్డి, రాజయ్య, రాములు, స్వతంత్రచారి, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని జేఎన్‌టీయూలో స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

### అక్షయ్ కుమార్ సెంచరీ..జేఎన్‌టీయూ గెలుపు

, నవంబర్06, ప్రభాతవార్త



మంథని జేఎన్‌టీయూ కళాశాలలో జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో అక్షయ్ కుమార్ సెంచరీతోనే జేఎన్‌టీయూ గెలుపని కళాశాల ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టీఈయూ ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో ఆదివారం పెద్దపల్లికి చెందిన స్టార్ ఎలెవెన్‌తో జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో 13సంవత్సరాల తర్వాత కళాశాల రికార్డును తిప్పి రాశాడని అన్నారు. జరిగిన 20 ఓవర్లతో మ్యాచ్‌లో 59 బంతుల్లో రెండు సిక్సులు, 12 ఫోర్లు కట్టడంతో పాటు సెంచరీ సాధించడం కళాశాలకు గౌరవంగా ఉన్నదని అన్నారు. అదే విధంగా ఈ అక్షయ్ కుమార్ సెంచరీతోనే 86 పరుగుల తేడాతో మంథని జేఎన్‌టీయూ గెలుపు సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓడిన బ్యాచ్‌కి చెందిన ఈ క్రీడాకారులతో ప్రిన్స్‌పాల్ మాట్లాడుతూ ఓటమితో క్రీడాకారులెవ్వరు నిరుత్సాహ పడవద్దన్నారు. ప్రతి ఒక్క క్రీడా కారుడులో గెలవాలనే పట్టుదలతో పాటు క్రీడాలో వివిధ మేలకువలకు, మరో సారి పోటీ పడే క్రీడాలో గెలుపుకు నాందని అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో పాల్గోన్న వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, కళాశాల సూపరెంటెంట్ రవికుమార్, పిజికల్ డైరెక్టర్ పింగిలి కష్టారెడ్డి, తది తరులు విద్యార్థిని అబి. నందించారు.

# ఘనంగా నల్ల జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



టీఆర్ఎస్ రాష్ట్ర నేత, నల్లఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు నిరుపేదల పెన్నిది నల్ల మనోహర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన అభిమానులు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. మండలంలోని నీరుకుల్ల, నారాయణపూర్, సుల్తానాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ఎక్కడ ఆపద వచ్చిన ఏకష్టం వచ్చిన అన్ని రకాలుగా నేనున్నానంటూ అభయ హస్తం ఇచ్చి ఎంతోమంది నిరాశ్రయులు ఆసుపత్రులలో చికిత్సకు డబ్బులు లేక అలమటిస్తున్న సందర్భాలలో ఆర్థిక సహాయం చేయడం కాకుండా ఆసుపత్రికి వెళ్లి యోగక్షేమాలను చూసుకుంటున్న గొపంప వ్యక్తి నల్ల మనోహర్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిగిరి సతీష్‌రెడ్డి, బషీర్, రఫీక్, కొమ్మ సతీష్, దాసరి శ్రీకాంత్, పోగుల మహేష్, కల్లెపల్లి సాయి, కల్లెపల్లి శంకర్, కల్లెపల్లి వినోద్, కల్లెపల్లి సాయి, బాలసాని మల్లేశ్, వడ్లూరి కిరణ్, పులిపాక సంకీర్త్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నో వర్క్ నో పేమెంట్ సర్క్యూలర్ జారీ చేయాలి:ఆకుల

రామగిరి, నవంబర్06, ప్రభాతవార్త



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సంబంధిచిన హక్కుల సాధనలో భాగంగా సెప్టెంబర్‌లో 19రోజుల పాటు చేసిన నిరవధిక సమ్మెకు సంబంధిచిన నో వర్క్ నో పేమెంట్ సర్క్యూలర్ జారీ చేయాలని ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే ఆదివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలో పని చేస్తున్న పర్చేస్ విభాగంలోని కార్మికులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన హక్కుల సాధనలో భాగంగా సెప్టెంబర్‌లో 19రోజుల పాటు చేసిన నిరవధిక సమ్మెకు సంబంధిచిన నో వర్క్ నో పేమెంట్ సర్క్యూలర్ జారీ చేయాలని, అదే విధంగా వేంటనే కార్మికులకు సంబంధిచిన వేతనాలు బ్యాంకుల్లో వేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మళ్ళీ సమ్మెకు వెళ్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో బి. అశోక్, తదితర కార్మికులున్నారు.

# గెలుపు ఓటములు సహజం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల ఫలితం సందర్భంగా స్పందించిన మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కడిని తట్టు కోవడానికి రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల దగ్గర నుండి కౌన్సి లర్ల వరకు అంతా మునుగోడులో మఖాం పెట్టినప్పుడే నైతికంగా బిజెపి పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయం సాధించారని టిఆర్ఎస్ పార్టీకి ఈ గెలుపు అంకెల గారడికి చెప్పుకోవడానికి పనిచేస్తుందే తప్ప ఎలాంటి ఉపయోగం లేదని రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎక్కడుందని ప్రశ్నించిన సీఎం కేసీఆర్‌కు ప్రధాన పార్టీగా బిజెపితో తలపడే పరిస్థితి వచ్చిందని మునుగోడు నియోజకవర్గంలో గ్రామాల్లో బిజెపి పార్టీకి కార్యకర్తలు పదుల సంఖ్యలో లేకున్నా నువ్వా నేనా అన్నట్లుగా గట్టి పోటీనిచ్చామని ఎన్నికల్లో ఓటమి గెలుపులు సహజమని ప్రజల తీర్పును గౌరవిస్తామని ఈ ఓటమితో కృంగిపోకుండా భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకోసం శ్రమిస్తామని అన్నారు. మండలం నుండి స్వంత ఖర్చులతో వెళ్ళి మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన బిజెపి కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి విజయంతో సంబురాలు

రామగిరి, నవంబర్05, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నిక ఓట్ల లేక్కింపులో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడంతో రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శెంకేశి రవీందర్, టీబీజీకేఎస్ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యల ఆధ్వర్యంలో సంబురాలను నిర్వహించారు. వివరాలోకి వేళ్ళితే ఆదివారం రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ తెలంగాణ చౌరస్తా వద్ద పార్టీ అధ్యక్షులు శెంకేశి రవీందర్ ఆద్వర్యంలో నాయకుల బాణసంతా పేల్చి సంబురాలను నిర్వహించి, పలువురికి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, లొక్కకేసారం సర్పంచ్ ఎండి మాంజూరు, రామగిరి మండల బీఆర్ఎస్ నాయకులు అల్లం తిరుపతి, కుమార్, కొమురయ్య, టీబీజీకేఎస్ నాయకులు దాసరి మల్లేష్, తదితర నాయకులు అధిక సంఖ్యాలో పాల్గోన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడరూరల్, ప్రభాతవార్త :




జాతీయ మరియు రాష్ట్ర స్థాయి న్యాయ సేవా సంస్థల ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల న్యాయ సేవా సంస్థ పర్యవేక్షణలో ఈ నెల 12వ తేదీన కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ రూరల్ ఎస్ఐ నాగరాజు అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు కక్షిదారులతో పాటు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కేసులు, ప్రి.లిటిగేషన్ కేసులు, భూతగాదాలు, వివాహ, కుటుంబ తగాదాలు, ఇసుక కేసులు, రోడ్డు ప్రమాద కేసులు, చెక్ బౌన్స్ కేసులు, చిట్ ఫండ్ మరియు రాజీపడదగిన కేసులను పరిష్కరించుకోవచ్చని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో పట్టుబడిన కేసుల పరిష్కరించుకోవచ్చని సూచించారు.

# మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్ మృతి

వేములవాడరూరల్, ప్రభాతవార్త :



వేములవాడ మండలం మర్రిపల్లి మాజీ సర్పంచ్ జాగిరి సత్యనారాయణగౌడ్(55) గుండె పోటుతో శనివారం రాత్రి మరణించారు. ఆయన భార్య జ్యోతి, కుమారులు నిఖిల్, వినయ్, కుమార్తె నివ్యలు ఉన్నారు. జాగిరి సత్యనారాయణగౌడ్ 1995 నుండి రాజకీయాల్లో రాణిస్తూ వచ్చాడు. గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశాడు. 1995 నుండి 2018 వరకు భార్య భర్తలు ఇద్దరు సర్పంచ్‌గా, ఎంపిటిసిగా, ఉపసర్పంచ్‌గా ఎంతో అభివృద్ధి చేశారు. గ్రామ అభివృద్ధిలో రాజకీయాల్లో తిరుగుతూ అతనికి వారసత్వంగా వచ్చిన ఆస్తి అంతా అమ్మేశాడు. రిజర్వేషన్లలో భాగంగా భార్య జాగిరి జ్యోతిని ఎన్నికల్లో నిలబెట్టి మర్రిపల్లి గ్రామ ఎంపిటిసిగా గెలుపొంది 1995 నుండి 2000 వరకు పనిచేశారు. ఆ తర్వాత 2001 నుండి 2006 వరకు మర్రిపల్లి గ్రామ సర్పంచ్‌గా భార్య జాగిరి జ్యోతి సత్యనారాయణగౌడ్ గెలిచి ఐదేళ్లు కొనసాగారు. రిజర్వేషన్ మారడంతో 2006 నుండి 2011 వరకు మర్రిపల్లి గ్రామ ఉపసర్పంచ్ జాగిరి సత్యనారాయణగౌడ్ పనిచేశారు. మళ్ళీ మారిన రిజర్వేషన్లతో మర్రిపల్లి గ్రామ సర్పంచిగా జాగిరి సత్యనారాయణగౌడ్ పోటీచేసి 2013 నుండి 2018 వరకు కొనసాగారు. జాగిరి సత్యనారాయణగౌడ్ మృతిపట్ల ఆదివారం టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు కదిలివచ్చి సంతాపం తెలిపారు. అంత్యక్రియల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, జడ్పీటీసీ ఏశ వాణి తిరుపతి, సర్పంచ్ కటకం మల్లేశం, సీనియర్ న్యాయవాది నేరెళ్ల తిరుమల్‌గౌడ్, వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య, మాజీ సర్పంచ్‌లు మల్లారెడ్డి, వెంకటేశంలు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు.

# ఉచిత శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి:జీయం టివి రావు

రామగిరి, నవంబర్06, ప్రభాతవార్త



ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్, కానిస్టేబుల్‌కు నిర్వహించిన రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎల సేవా సమితి ఆధ్వర్యం నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే ఆదివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్, కానిస్టేబుల్‌కు నిర్వహించిన రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నేటి నుంచి ఆర్జీ3, ఏపిఎల సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శరీర దారుఢ్య పరీక్షలకు శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. నేడు రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో శిక్షణ శిబిరంను ప్రారంభిచడం జరుగుతుందని, ఉచిత విక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జీయం ప్రకటనలో కోరారు.

## ప్రజలను ఏకం చేసే సంకల్పంతోనే భారత్ జోడో యాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తుల నుంచిఈ దేశ ప్రజలను కాపాడి ఏకం చేసే సంకల్పంతో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను తలపెట్టారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో రామగుండం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాదాపు 2వేల మంది తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో నాయకులు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మారదవేన రవి కుమార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయ, పెద్దెల్లి ప్రకాష్, నగునూరి రాజు, బిసి సెల్ నాయకులు గట్ల రమేష్, రవి యాదవ్, కుమారస్వామి, దూళికట్ట సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కౌటం సతీష్, నజీం, మైనారిటీ సెల్‌నాయకులు నజీమోద్దీన్, ఫజల్, స్వప్న, మౌనిక, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, దాసరి ఆనంద్, గుండేటి రాజేష్, ఆసిఫ్ పాషా తదితరులున్నారు.

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 6వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 19, 20న మహబూబాబాద్‌లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఆరవ మహాసభ జరుగనుందని జిల్లా అధ్యక్షులు బతుకుల రాజన్న, ప్రధాన కార్యదర్శి సిహెచ్.అబేద్నెగోలు తెలిపారు. కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా నాయకులు జనగామ బానేష్, టి.బాలక్రిష్ణ, జనగామ రాజన్నతోపాటు తదితరులున్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు పట్ల మండల వ్యాప్తంగా సంబరాలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

మునుగోడు ఉప ఎన్నికలు టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడం పట్ల తంగళపల్లి మండల వ్యాప్తంగా టిఆర్ఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృత కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలో ఉన్న సంస్కృత కళాశాలకు వెంటనే నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కోకన్వీనర్ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల భవనంలో సదుపాయం లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్లాస్ రూమ్స్, ఓపెన్ హాల్ సరిగా లేక చదువుకోవడానికి తీవ్ర ఆటంకం కలుగుతుందని వెంటనే నూతన భవనాన్ని కేటాయించాలని కోరారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకుని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో క్యూలైన్ల ద్వారా దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మునుగోడు విజయంపై మల్యాలలో టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

మల్యాల, ప్రభాత వార్త:

మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలలో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడం పట్ల ఆదివారం మల్యాల మండలం టిఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగడి బజార్‌తో పాటు పలు గ్రామాలలోని టిఆర్ఎస్ నాయకులు బాణసంచా కాల్చి విజయోత్సవం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్‌తో పాటు నూకపల్లి సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రావు, రైతు బంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డితో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి రూ. 27వేల ఆర్థిక సహాయం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన మోతే జయంత్‌కు నీట్‌లో 2700 ర్యాంక్ వచ్చిన విషయం తెలిసిందే. నిరుపేద కుటుంబానికి చెందిన మోతే జయంత్ తల్లిదండ్రులు కూలీ పనిచేసుకుంటూ అతడిని చదివించారు. ఎంతో కష్టపడి చదివిన జయంత్ ర్యాంక్ సాధించి నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. కానీ ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి ఏటా లక్ష యాభై వేల ఖర్చు అవుతుంది, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. తన చదువు పూర్తి అయితే నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తామని జయంత్ తెలిపాడు. స్పందించిన పిఎంకే ఫౌండేషన్ కోరపల్లి గ్రామస్థుడు పల్లె ప్రభాకర్ ప్రతి ఏటా రూ. 27వేల ఆర్థిక సహాయం అందజేస్తామని ముందుకు వచ్చాడు. ప్రస్తుతం ఈ ఏడాది వైద్య కోర్సు కోసం రూ. 27వేల చెక్కు అందజేసి ఆర్థిక చేయూత అందించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో ఐకెపి ద్వారా కొనుగోలు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఆళ్ళ రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ... రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి అమ్ముకుని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆళ్ళ సమన్ రెడ్డి, ఎంపిటిసి రెడ్డి స్వరూప శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, సెంటర్ ఇంచార్జీ మారెల్ల శ్రీనివాస్, రైతులు, హమాలీలు, కమిటి మెంబర్లు, మహిళలు పాల్గొన్నారు.

## కేతిరెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అల్లు యువత జిల్లా అధ్యక్షులు తమ్మనవేణి అంజి యాదవ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించగా, టిఆర్ఎస్వీ కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఫహద్ ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులతో పాటు కేడిఆర్ యువసేన సభ్యులు రక్తదానం చేశారు. అనంతరం అంజి యాదవ్ మాట్లాడుతూ... దేవన్న పుట్టినరోజు వేడుకలను వారం పాటు విజయవంతంగా నిర్వహించనున్నామని చెప్పారు. 9న జరిగే బర్త్ డే వేడుకను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాధాకృష్ణారెడ్డి, మాతంగి సంపత్, శంకర్, ఓదెలు, శ్రీనివాస్, గణేష్, హరీష్, శ్రీకాంత్, సాగర్, చందు, రమేష్‌లు పాల్గొన్నారు.

## ప్రగతికి యువశక్తి తోడవ్వాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



యువతలో చైతన్యం సామాజిక మార్పుకు గ్రామ, పట్టణ రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుందని మన్నెంపల్లి ఉప సర్పంచ్ అనిల్ గౌడ్ అన్నారు. సామాజికి సేవలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్న అనిల్ గౌడ్ గ్రామానికి చెందిన యువకులకు వాలీబాల్ కిట్ ఆదివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య పోకడలతో భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు శక్తి సామర్థ్యాలు పెంచుకునేందుకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. టాలెంట్‌ను గుర్తించి ఆ రంగంలో నైపుణ్యం పెంపొందించుకుంటే విజయం వర్తిస్తుందని తెలిపారు. క్రీడలు, కళలు, శాస్త్ర సాంకేతిక నైపుణ్యం తదితర అంశాల్లో ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. వేణు కుమార్,జగదీష్, బూడిద కిషోర్, సుధగోని శ్రావణ్, కిరణ్, వెంకటయ్య, శ్రీనివాస్, వేణు కుమార్, సదయ్య గౌడ్, సంపత్, సాయికృష్ణ, ఎల్లయ్య, శ్యామ్, శివ, రాజు, రాకేష్, అనిల్, రాకేష్, రవితేజ, అజయ్, రాకేష్, సాయికృష్ణ, అరవింద్, సురేష్, సతీష్, గణేష్, రోహన్, అభిషేక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి రైతులు జమ్మికుంటలోని పాత వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకువచ్చి అమ్మకానికి పెడితే ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించడం లేదని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన వాసు వడ్లూరి ఆదివారం పాత వ్యవసాయ మార్కెట్‌లో మాట్లాడుతూ... సకాలంలో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు గిట్టుబాటు ధర వస్తుందని ఆశతో వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకువచ్చి ఎదురు చూస్తున్నారని వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రైతుల పక్షాన వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండనక, వాననక అహర్నిశలు తన రక్తాన్ని చెమటగా మార్చి పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన రైతులకు అమ్ముకోవడం కూడా ఇబ్బందిగా మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల పరిస్థితి అర్థం చేసుకుని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## తాండూర్ మండల ఇంచార్జి ఎంఈఓకు సన్మానం

**కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త :**
మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో ఇంచార్జి ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న వాసాల ప్రభాకర్‌ను శనివారం కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ



సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ పద్మశాలీ ఆణిముత్యం వాసాల ప్రభాకర్ అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించారని కొనియాడారు. పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే పద్మశాలీ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం మార్గదర్శకులు నల్ల తిరుపతి, ప్రచార కార్యదర్శి వెంగల సంపత్, యువకిరణాల అధ్యక్షులు తన్నీరు కిరణ్, సర్‌సిల్క్ వార్డు ఇంచార్జి సింగం శ్రీనివాస్, బింగి శేఖర్, రవికుమార్, కులబాంధవులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలతోనే ఆదివాసిలకు గుర్తింపు

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :**
సంస్కృతి, సాంప్రదాయాలతోనే ఆదివాసీలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు



పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీపీ కార్యాలయంలో దండారి,గుస్సాడి నిర్వహణకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసిల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ఈ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, ఏటీడబ్ల్యూఓ క్షేత్రయ్య, టీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు భీమేష్, పెంటన్న, మున్న,లింగు, తెలంగరావు, తదితరులు పాల్గొన్నారు .

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి తరగతులు ప్రారంభం

**కాగజ్‌నగర్ ,(ప్రభాతవార్త :**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2022-23 సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్‌లు తీసుకున్న విద్యార్థులు సెమిస్టర్-1, సెమిస్టర్ -3, సెమిస్టర్ -5వ తరగతులు ఈనెల 6 (ఆది వారం) నుండి ప్రారంభం అయినట్లు కళాశాల కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ తెలిపారు. విద్యార్థులు గమనించి తరగతులకు హాజరు కావాలని, ఇత ర వివరాల కోసం 9866398678 సెల్ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## మునుగోడులో తెరాసా విజయంపై సంబురాలు

**కమాన్‌పూర్, (ప్రభాతవార్త.**
మునుగోడు ఎన్నికల్లో తెరాసా విజయం సాధించడం పట్ల కమాన్‌పూర్ తెరాసా పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద ఆదివారం సంబురాలు జరుపుకున్నారు. బాణ సంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో సింగల్ విండో

## సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు ఒక వరం

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :**
నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలాంటిదని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వాంకిడి మండలంలోని కనర్‌గాం గ్రామానికి చెందిన రాజుబాయికి రూ.32 వేలు, రేణుకకు రూ. 43,500 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి రవీందర్, శైలేందర్, తదితరులు ఉన్నారు.

## ఖైదిల్లో మార్పు రావాలి

**ఆసిఫాబాద్,(ప్రభాతవార్త :**
క్షణికావేశంలో చేసిన తప్పులను సరిచేసుకోవాలని, ఖైదీల్లో మార్పు రావాలని చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ , అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వెంకటేష్



పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సబ్‌జైల్‌ని ఆకస్మికంగా తనిఖీ



చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఎవరికైన న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేకపోతే మండల న్యాయసేవా సమితి ద్వారా ఉచితంగా న్యాయ సహాయం, న్యాయవాదిని నియమించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఖైదీలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అదే విధంగా వారికి తినడానికి వండే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, క్రమ శిక్షణకు లోబడి ఉండాలని పలు సూచనలు చేశారు. చట్టాలను గుర్తించి తెలుసుకోవడం జమాజంలో ప్రతీ ఒక్కరి బాధ్యత అని వీటిపై అవగాహన లేకపోవడంతోనే నేరాల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నరహరి, నగేష్, జైలు సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్, కోర్టు, సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.



చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మండల కో ఆప్షన్ ఇంతియాజ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బొల్లపల్లి శంకర్ గౌడ్, సర్పంచ్‌లు తాటికొండ శంకర్, నీలం సరిత శ్రీనివాస్, ఎంపిటిసి కోలేటి చంద్రశేఖర్, నాయకులు రాచకొండ రవి, దామెర సంపత్, అనిల్ గౌడ్, గుర్రం లక్ష్మణ్‌లు, నడిగొడ్డు సంపత్, శంకర్, పెండ్లి నారాయణ ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సహస్రనామపారాయణం

**... పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి**

**కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త :**
కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో ఆదివారం సాయంత్రం లలితా సహస్రనామ పారాయణం చేశారు. కార్తీక మాసం



చతుర్థశి సందర్భంగా నిర్వహించిన సహస్రనామపారాయణ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కర్ల నానయ్య కుటుంబ సభ్యులు లక్షదీపాలు వెలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, బ్రాహ్మణ సంఘం సభ్యులు, రాష్ట్ర మహిళా గౌడ్ సంఘం అధ్యక్షురాలు నీరజగౌడ్, ప్రధాన కార్యదర్శి అరుణగౌడ్, సంఘం సభ్యులు, మహిళలు పాల్గొని దీపారాధన చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సుబాబుల్ లారీ డ్రైవర్ల సమస్యకు పరిష్కారమేమిటి

**పాలకుర్తి, (ప్రభాతవార్త.**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని క్రిష్ణ జిల్లా నందిగామ నుంచి తెలంగాణలోని సిర్పూర్ కాగజ్ నగర్, మహారాష్ట్రలోని బల్లర్షకు నిత్యం పేపర్ తయారీకి ఉపయోగించే సుబాబుల్ కర్ర రవాణా లారీ డ్రైవర్లు ఆదివారం బసంతనగర్‌లో తమ సమస్యలను ఏ కరువు పెట్టారు. వారు విలేకరులను కలిసి తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. నిబంధనల ప్రకారం తాము నందిగామ నుంచి 25 నుంచి 30 టన్నుల మేరకు సుబాబుల్ కర్రను కాగజ్‌నగర్, బల్లర్షకు తీసుకెళ్తుంటామని, 35 టన్నుల వరకు అనుమతి ఉన్నప్పటికీ కేవలం 25 నుంచి 30 టన్నులకే తాము రవాణా చేస్తుంటామని అన్నారు. నందిగామ నుంచి బయలు దేరి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ దాటి వస్తున్నామని, ఎక్కడ కూడా ఈ జిల్లాల్లో తమను అడ్డగించిన వారు లేరని అన్నారు. కేవలం పెద్దపల్లి జిల్లా కన్నాల టోల్ ప్లాజాకు రాగానే స్థానిక పోలీసులు తమ లారీలను అడ్డుకొని తమను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. అన్ని అనుమతులు నిబంధనలకు అనుగుణంగానే ఉన్నప్పటికీ తమ బండ్లను ఆపి రోజుల తరబడి తమను బసంతనగర్‌లో ఉండిపోయే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీని ద్వారా తమకు నష్టం ఏర్పడుతుందని, కర్ర తూకంలో తేడా వచ్చి పేపర్ యాజమాన్యాలు తమ రాబడిలో కోత పెడుతున్నాయని అన్నారు. ఎలాంటి తప్పులు లేకున్న రోజుల తరబడి తమను ఇక్కడ ఆపటం వల్ల తాము శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిబంధనలను అతిక్రమిస్తే ఫైన్ వేస్తే ఎలాంటి అభ్యంతరాలు లేవని, కానీ రోజుల తరబడి తమను ఇక్కడే ఆపడటం వల్ల తాము తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఈ విషయంలో జిల్లా పోలీసులు తమ ఇబ్బందులను అర్థం చేసుకోవాలని కోరారు.



## పేదవారికి చీరల పంపిణి

బాసర,ప్రభాతవార్త :
బాసర అమ్మవారి క్షేత్రంలో శనివారం కూకట్‌పల్లి నివాసికులు ధ్యావనపల్లి



యశోదమ్మ కులకుంట్ల ఆనంద బాయి, బల్గూరి వనిత చేతుల మీదుగా ఉచితంగా చీరలను పంపిణి చేశారు. కార్తీకమాసంలో ప్రతీ సంవత్సరం పేదవారికి సహాయం చేయడం వల్ల మంచి జరుతుందనే నమ్మకంతో సహాయం చేస్తున్నామని అన్నారు. బాసర సన్నిధిలోని పేదవారికి, యాచకులకు సుమారు 30 మందికిపైగా వారికి ఉచితంగా చీరలు పంపిణి చేశారు.

## మాకు భూములు ఇవ్వండి

నిర్మల్ అర్బన్,ప్రభాతవార్త :
నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో మాకు భూమి ఇవ్వాలని ఆ గ్రామస్థులు



శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డిమాండ్ చేశారు. మా గ్రామంలోని 114 సర్వే నంబర్‌లో మైసంపేట, రాంపూర్ గ్రామస్థులకు వ్యవసాయం చేసుకోవడానికి ప్రభుత్వం భూములు ఇచ్చిందని, మాకు వ్యవసాయ కోసం ఇరవై ఎకరాలు, ఇండ్ల నిర్మాణానికి రెండు గుంటలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్, సర్పంచ్ బొడ్డు గగన్న, ఉప సర్పంచ్ జాడి ఆనంద్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్‌తో అధిక లాభాలు

లక్ష్మణ్‌చందా,ప్రభాతవార్త :
ఆయిల్‌ఫామ్ మొక్కలతో అధిక లాభాలు వస్తాయని రైతు మేకల



రాజేందర్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన భూమిలో ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అధిక లాభాలు వస్తాయనే ఉద్దేశ్యంతో కనకాపూర్ గ్రామ శివారులో ఆయిల్ పామ్ మొక్కలు నాటినట్లు తెలిపారు. కనకాపూర్ శివారులో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన యువ రైతు మేకల రాజేందర్ తొలి రైతు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో కనకాపూర్ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర మండల కేంద్రంలో దొంగల భీభత్సం

బాసర,ప్రభాతవార్త :
బాసర మండల కేంద్రంలోని ప్రజలు వరుస దొంగతనాలతో భయాందోళనలకు గురి అవుతున్నారు. బాసర రైల్వే స్టేషన్ వద్ద గల తెలంగాణ కమ్యూనికేషన్ జిరాక్స్ సెంటర్ వెనుక భాగం రేకును కత్తిరించి



దొంగతనానికి పాల్పడ్డారు. ఉదయం పూట తన దుకాణాన్ని తెరవడానికి వచ్చిన దుకాణ యజమాని తన సామాగ్రి దొంగతనానికి గురి కావడంతో ఆందోళనకు గురయ్యాడు. జిరాక్స్ ప్రింటర్‌తో పాటు పది వేల రూపాయలు నష్ట పోయానని దుకాణ యజమాని తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ మహేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నిందితులను త్వరలో పటుటకుంటామని తెలిపారు. అదే విధంగా గత నెలలో బాసర మండల కేంద్రంలోని బీదరెల్లి గ్రామంలో ఓ ఆలయంలో హుండీని గుర్తు తెలిని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బాసర ఆలయంలో, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో పోలీసులు రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించక పోవటం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వ్యక్తం అవుతోంది.

## శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

ముథోల్,ప్రభాతవార్త :
శాంతిభద్రతల పరిరక్షణకు పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని ముథోల్ సీఐ వినోద్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ముథోల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో ముథోల్, బాసర, తానూర్, లోకేశ్వరం మండలాల ఎస్‌ఐలు, రైటర్స్, రిసెప్షన్ సిబ్బందితో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో కేసుల వివారల రైటర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఒక్కరి పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఆయా గ్రామాల్లో పెట్రోలింగ్‌ను నిరంతరం నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ నిబందణలు వాహనదారులు పాటించేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహన పత్రాలు లేని వారికి విధించిన జరిమానాలను పెండింగ్ లేకుండా వాహనదారులు చెల్లించే విధంగా చూడాలన్నారు. ఖరీఫ్ సీజన్ కావడంతో రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టకుండా చూడాలని సూచించారు. ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఐలు తిరుపతి, మేమష్, సాయికుమార్, విక్రమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శిశుమందిర్‌లో గర్భిణులకు అవగాహన

ముథోల్,ప్రభాతవార్త :
శ్రీ సరస్వతి విద్యాపీఠం స్వర్ణజయంతి ఉత్సవాల్లో భాగంగా ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలో గర్భిణిలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుప్రిత గైనకాలజిస్ట్ పాల్గొని గర్భిణి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సందేహాలను నివృత్తి చేసి వారిలో అపోహాలు తొలగించారు. గర్భిణిలకు టెస్ట్‌లు నిర్వహించి సలహాలు, సూచనలు చేశారు. గర్భిణిలకు పాలు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుప్రితను పాఠశాల ఆధ్వర్యంలో పాఠశాల సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్, ప్రధానోపాధ్యాయులు సారధి రాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం విజయ, న్యూలైన్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ సిబ్బంది, అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మ, పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త

## డ్రైవింగ్ చేసేప్రతి ఒక్కరు లైసెన్స్ కల్గి ఉండాలి

ముథోల్,ప్రభాతవార్త :
వాహనాలు నడిపే ప్రతీ వాహనదారుడు లైసెన్సు కల్గి ఉండాలని ఏఎస్‌ఐ



సుదర్శన్ అన్నారు. ముథోల్‌లోని నాయబాది వద్ద వనివారం హెల్మెంట్, సైబర్ నేరాలు, డ్రైవింగ్ లైసెన్సు సంబంధిత వాహన పత్రాల గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సురేష్, అర్జున్, ధర్మేందర్, పాల్గొన్నారు.

## రాఘవపట్నంలో "మునుగోడు విజయోత్సవాలు"

గొల్లపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని తెరాస పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చి ఘనంగా విజయోత్సవాలు చేసుకున్నారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో



బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిపై 10 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించగా, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు రాఘవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల్లో గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య, సింగల్ విండో డైరెక్టర్ కొలగాని జలేంధర్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## షుగర్, బిపి నిర్దారణ పరీక్షలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో హనుమంతుని పేట గ్రామంలో షుగర్, బిపి నిర్ధారణ శిబిరం పెద్దపల్లి శ్రీజ ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరంలో 102 మందికి షుగర్ పరీక్షలు చేయగా, 11 మందిక షుగర్ ఉన్నట్లుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేల్పూరి సంపత్ రావు, సెక్రటరీ సతీష్ రెడ్డి, జడ్పి కంకటి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి లైశెట్టి, లయన్ అశోక్ కుమార్, గుజ్జుల కుమార్, కనపర్తి అనిల్ చారి, సూర సమ్మయ్య, లయన్ భాస్కర్ రావు, లయన్ లక్ష్మణ్, లయన్ సురేష్, సయ్యద్ అతిఫ్ తదితరులున్నారు.



## మునుగోడులో టిఆర్ఎస్ విజయం
# ప్రభుత్వ సంక్షేమ పథకాలే

చొప్పదండి ప్రబాతవార్త:



మునుగోడు ఫలితాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే విజయ పథాన్ని నడిపించాయని టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి,జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య అన్నారు. ఈ మేరకు మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడంతో స్థానిక తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన విజయోత్సవ సంబరాలలోవారు పాల్గోని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుంట రవి, కోలపురి తులసమ్మ, కొతూఇ్తరి లింగమ్మ, పెద్ది శంకర్, తోట్ల తిరుపతి, లావణ్య, తిరుపతిరెడ్డి, సుజాత, శ్రీనివాస్, చీకట్ల రాజశేఖర్, పంబాల మల్లేశం, ప్రవీన్‌రెడ్డి, రవీందర్, కొలపురి సంపత్, రవీందర్, అనిల్, వేణు, గాండ్ల లక్ష్మణ్, మహేష్, భక్తు కుమార్, శేఖర్, శశికుమార్, దీకొండ రమేష్, మావురపు మహేష్, గంగాధర లస్మయ్య, రవిందర్, అంజయ్య, నరేష్, దాసు చంద్రయ్య, శ్యామ్‌కుమార్, రాపెల్లిఐలయ్య, కుమార్, కొలపురి రాజు, నర్సయ్య, గోపాల్, కొమురయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా నల్ల మనోహార్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహార్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్వామివారి సన్నిధీలో అర్చన చేసి కొడెను కట్టి మొక్కులు సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పోత్కపల్లిలో వికలాంగులకు ట్రై సైకిల్ వీల్ చైర్స్, వినికిడి మిషన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ రాజేందర్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.... టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహార్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజులలో ఉన్నతమైన పదవి పొందాలని నిరుపేదలకు అండగా నిలిచిన నల్ల మనోహార్ రెడ్డికి ఓదెల మల్లన్న ఆశీస్సులు ఉండాలని వారన్నారు. వికలాంగులకు ట్రై సైకిల్ వీల్ చైర్స్, వినికిడి మిషన్స్ అందించిన నల్ల మనోహార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా అధ్యక్షులు సతీష్, నల్ల సోషల్ మీడియా కన్వీనర్ జీల రాజేందర్, రాము, శ్రీకాంత్, సదానందం, మొగిళి, సాయి, శివ, శ్రీకాంత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్ధతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:



రైతులు ప్రభుత్వ మద్ధతు ధరను సద్విని యోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచ్ నీల కుమార్‌లు అన్నారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ ఎంపిపి, సర్పంచ్‌లు ముఖ్య అతిధులుగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారీల చేతుల్లోకి వెళ్ళకుండా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భానుచందర్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త:

మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి ఘన విజయం



సాధించిన సందర్భంగా పట్టణంలోనిస్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్‌చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఎంపిపి చిలుక రవీందర్ ఆద్వర్యంలో టపాకాయలు కాల్చి స్వీట్లను పంపిణి చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎప్పటికి టిఆర్ఎస్ వెంట ఉంటారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు లోక రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్, మాజీ వైస్ చైర్మెన్ కొత్త గంగారెడ్డి, కౌన్సిలర్లు నలుమాచు జ్యోతి రామకృష్ణ, కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, మహేశుని సంద్యమల్లేశం, మండల రైతుబంధు సమితి అద్యక్షులు గుడిపాటివెంకటరమణారెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అజ్జు, ఖాజు, గండి జీవన్, ఉపసర్పంచ్ అనిల్, సీనియర్ నాయకులు బత్తిని సంపత్, సిపెల్లి గంగయ్య, ఎండి జహీరొద్దిన్, గోవుల కొండశ్రీనివాస్, పిట్టల వెంకటేష్, బీసవేణి రాజశేఖర్, చెటిపల్లి పద్మ, మణిశంకర్ రెడ్డి, తోడేటి డేవిడ్, కొక్కుల రామ్మోహన్, బొడిగె శ్రీనివాస్, పాకాల నారాయణ, కస్తూరి శ్రీదర్, పంబాల రవితేజ, జక్కుల గట్టయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్‌బాబు, మాజీ ఎంపిటిసి శ్యామ్, జక్కుల రవి, వేణు మాచర్ల రవి, అనుమల్ల నాగరాజు, పెద్దెల్లి అనిల్, హిమాలయ్, ఉమేష్, పిట్టల తిరుపతి, భూమయ్య, నూనె సంజీవ్, వంశీ,శ్రీను, రవి,రిషి, గనేష్, రాజు తదితరులు పాల్గోన్నారు.

## టిఆర్ఎస్ నేతల సంబరాలు

రామడుగు ప్రభాతవార్త:



మునుగోడు ఉప ఎన్నికల్లో అదికార టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం పట్ల మండల టిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. గోపాల్‌రావుపేట గ్రామంలో ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు నరేందర్ రెడ్డి ఆద్వర్యంలో స్వీట్లను పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీమండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, పుదూరిమల్లేశం, ఎడవెల్లి పాపిరెడ్డి, కర్ర శ్యాంసుందర్ రెడ్డి, ఆరెపల్లి ప్రశాంత్, రాంచంద్రం, లచ్చయ్య, మల్లేశం, తదితరులు పాల్గోన్నారు.

## విజయోత్సవ ర్యాలీలో టిఆర్ఎస్ నేతలు
### - అంబరాన్నంటిన సంబరాలు

వీణవంక, ప్రభాత వార్త:

మునుగోడు ఎమ్మెల్యేగా టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



గెలుపుతో ఆదివారం వీణవంక మండల కేంద్రంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నేతలు విజయోత్సవ ర్యాలీలో పాల్గొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ టపాసులు కాల్చి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచులు నీల కుమార్, పోతుల నర్సయ్య, రమేష్, ముత్తయ్య, గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, సుజాత కిషన్ రెడ్డి, జ్యోతి రమేష్, వరలక్ష్మి, స్వామి, ఎంపిటిసిలు రాంచందర్, సంజీవ రెడ్డి, మమత తిరుపతి రెడ్డి, లక్ష్మి భూమయ్య, స్వరూప సమ్మయ్య, సవిత మల్లయ్య, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, విండో డైరెక్టర్‌లు కావ్య శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల మహానాడు నూతన కార్యవర్గాలు

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ మాలమహానాడు చొప్పదండి మండలశాఖ నూతన కార్యవర్గాలను ప్రకటించింది. ఈ మేరకు పట్టభద్రుల యువత కార్యవర్గాల ఎన్నికను మండల సర్వ సభ్య సమావేశంలో ప్రకటించారు. ఈ సమావేశం మండల శాఖ అద్యక్షులు కునమల్ల చంద్రయ్యఅద్యక్షతన నిర్వహించగా పట్టభద్రుల సంఘం అద్యక్షులుగా కల్లెం నవీన్ కుమార్, ఉపాధ్యాక్షులుగా బత్తుల నర్సింగం,కొర్రి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కడారి మనోహర్, కోశాధికారిగా కునమల్ల రాజశేఖర్, ఎన్నికకాగా మాల మహానాడు మండల యువత అద్యక్షునిగాకాయిత సాయిక్రిష్ణ, ఉపాధ్యాక్షులుగా బత్తుల హరిష్, ఈసరపు అజయ్, ప్రధాన కార్యదర్శిగా కర్రె సందీప్, కార్యదర్శిగా అనుమండ్ల లక్ష్మికాంత్, చిలుక వినయ్, ప్రచార కార్యదర్శులుగా కునమల్ల దేవరాజ్, బొట్ల శ్రీదర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా అనంతుల శేఖర్ లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యాశోద రాజయ్య, ఉపాధ్యాక్షులు బత్తుల నర్సింగం, కార్యదర్శి పురుషోత్తం కనుకయ్య, అన్ని గ్రామాల అద్యక్ష, కార్యదర్శులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి పరామర్శ

రామడుగు ప్రభాతవార్త:



మండలం లోని రాంచం ద్రాపూర్ గ్రామానికి చెందిన ఈరెల్లి శేఖర్ ఈరెల్లి లచ్చయ్య తండ్రి కొడుకులు ప్రమాదవశాత్తు చిప్పకుర్తి కెనాల్‌లో పడి మృతి చెందగా ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకే దివేన బాదిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నల్ల రమణ, కుటుంబ సభ్యులు బార్య తల్లిదండ్రులను కలిసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లంకమల్లేశం ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద
# మద్ధతు ధర రైతులు పొందాలి
### - మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం



ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాల వద్దకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర పొందాలని మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్ కోరారు. ఆదివారం మల్యాల మండలం రాజారం, గొర్రె గుండం, ఒగులాపూర్, రాంపూర్, గొల్లపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి సింగిల్ విండోల కేంద్రాల ను జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల మార్కెట్ కమిటి అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మండల వైస్ అధ్యక్షులు పోతని రవి, మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్లు సాగర్ రావు, మధుసూదన్ రావు, సర్పంచులు పొన్నం సరోజ మల్లేశం, అబద్ధం తిరుపతి రెడ్డి, ఎడవెల్లి సుగుణ అశోక్, సీఈవో గంగాధర్, నాయకులు పొన్నం మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా భారతీయ మజ్దూర్ సంఘ్



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని హనుమాన్ ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు బీఎంఎస్(భారతీయ మజ్దూర్ సంఘ్) జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ ఆధ్వర్యంలో ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు పెంజర్ల బాలెల్లంతో సహా సుమారు ముప్పై మంది బీఎంఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తోట ధర్మేందర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు బీఎంఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషిచేస్తామని కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడడానికైన సిద్ధంగా ఉంటామని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఆటోబంధు పథకం అమలు చేసి ప్రతీ ఆటో డ్రైవర్‌కు పది లక్షల రూపాయలు వారి అకౌంట్లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ చలాన్‌ల పేరుతో ఆటో కార్మికులను ఇబ్బందులకు గురిచేయవద్దని ప్రభుత్వం ఆటో స్టాండ్‌లకు ప్రత్యేక స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. తమపై నమ్మకంతో బీఎంఎస్‌లో చేరిన ఆటో కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోన భాస్కర్, ముచ్చర్ల నరేష్, శీలం దేవయ్య, దబ్బెడ రాజేందర్, ఎదునూరి కిషన్, మల్లేశం, రాజిరెడ్డి, కృష్ణ, బాబు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పోరాట కేంద్రం సిఐటియు కార్యాలయం

**- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

సిఐటియు తంగళపల్లి మండల కార్యాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున ర్యాలీ తీసి జెండాను ఆవిష్కరించి మండల కార్యాలయాన్ని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిసూ ్త సమస్యలను పరిష్కరిస్తున్న సంఘం సిఐటియు అని అన్నారు. ఇప్పటికే మండలంలో పవర్లూమ్ కార్మికులు అనుబంధ రంగాల కార్మికులు టెక్స్‌టైల్ పార్కు కార్మికులు, బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు అనేక రంగాలలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులకు సిఐటియు ప్రాతినిధ్యం వహిస్తూ వారి సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించి 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల హక్కులను హరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని రాబోయే రోజుల్లో కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల రద్దు కొరకు జరిగే పోరాటంలో కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని మండలంలోని అన్ని రంగాల కార్మికులు పరిష్కారం కోసం ఈ కార్యాలయం ఉద్యమ కేంద్రంగా పనిచేస్తుందన్నారు. అనంతరం ఏఐటీయూసీలో మండల నాయకులుగా పనిచేసిన కుడిక్యాల కనకయ్య, గోరంతల రాజమల్లు కార్మికులు కోడం వేణు, మామిడాల శేఖర్, దాసరి శ్రీధర్, నల్ల రాజేశం తదితరులు సిఐటియులో చేరారు. వీరికి కూరపాటి రమేష్ సిఐటియు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, ఉపాధ్యక్షులు మూషం రమేష్, మోర అజయ్, అన్నల్దాస్ గణేష్, గన్నేరం నర్సయ్య, గురజాల శ్రీధర్, సూరం పద్మ, మిట్టపెల్లి రాజమల్లు, ఏలిగేటి రాజశేఖర్, మండల నాయకులు గోవిందు లక్ష్మణ్, లింగంపెల్లి కృష్ణవేణి, రమేష్ చంద్ర, కృష్ణవేణి, గడ్డం ఎల్లయ్య, మూషం శంకర్, అన్నల్‌దాస్ గంగాధర్, సామల నర్సయ్య, అంబదాస్, హరిదాస్ విష్ణు పెద్ద ఎత్తున కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని ఆవునూర్ గ్రామంలో నలభై అయిదు వేల విలువైన నాలుగు చెక్కులను లబ్ధిదారులైన రవీనా, కుంటయ్య, రాజిరెడ్డి, రామవ్వలకు సర్పంచ్ బద్దీ కళ్యాణి, భాను ఆధ్వర్యంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పొన్నాల పద్మారెడ్డి సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బద్ది భాను మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పేద ప్రజలకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తూ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కనమేని పద్మరెడ్డి, రామచందర్‌రావు, సతీష్ చందర్‌రావు, కనమేని శ్రీనివాస్‌రెడ్డి, చేపూరి రమేష్, మంత్రి రఘు, బైరి శ్రీనివాస్, కట్కం శ్రీనివాస్, పొన్నాల సతీష్, మల్లారెడ్డి, విశ్వనాథ్, ద్యావిరెడ్డి అనిల్, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్యాగ ఎల్లయ్య, శ్రావణ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధుతో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని దళితుల అభివృద్ధి కోసం దళితబంధు పథకం ఏర్పాటు చేయగా తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామానికి చెందిన మల్యాల చిట్టి లక్ష్మణ్‌లకు దళిత బంధు యూనిట్ ద్వారా మంజూరైన సూపర్ మార్కెట్‌ను సిరిసిల్లలో సర్పంచ్ నీరటి లక్ష్మి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం దళితబంధు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్టట ప్రభుత ం అందిస్తున్న ఈ అవకాశాన్ని దళితులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి లక్ష్మి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, తెరాస నాయకులు నీరటి బాబు, బల్లెపు సిద్దన్న, ఆత్మకూరి చంటి యాదవ్, అక్బర్, కర్రోళ్ల బాలకిషన్, మహేందర్, శంకర్, స్వామి, ప్రకాష్, దేవరాజు, రాజానర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న వేములవాడలో మెగా జాబ్ మేళా

**జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

**రుద్రంగి, ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఆధ్య గోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేములవాడలో ఈ నెల 12న నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆధ్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్య గోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిరుద్యోగ రహితంగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. యువత చెడు వ్యసనాలకు గురికాకుండా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 12వ తేదీన 189 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమిరె శంకర్, తర్రె మనోహర్, చెలుకల తిరుపతి, దయ్యాల పెద్దులు, పరంకుశం అచ్యుత్, ఇప్ప మల్లేశం, బండారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో తెరాసా శ్రేణుల సంబురాలు

**ముత్తారం, ప్రభాతవార్త.**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం అడవీ శ్రీరాంపూర్ చౌరస్తాలో తెరాసా శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. కొవ్వత్తులతో బిఆర్ఎస్ పేరును ఏర్పాటు చేసి బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నందున మునుగోడు ప్రజలు ఉప ఎన్నికల్లో మరోసారి తెరాసాకు పట్టం గట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, మేడగోన సతీష్, నాయకులు వెలుమరెడ్డి సంజీవ రెడ్డి, గూట్ల రవీందర్, నాంసాని సమ్మయ్య,పప్పు చంద్రమౌళి, అలువోజు రవీంద్ర చారి తదితరులున్నారు.

# టిఆర్ఎస్ పార్టీ సంబురాలు

**సంక్షేమ పథకాలే గెలిపించాయి**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు ముస్తాబాద్ మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీ విజయానికి కారణమన్నారు. రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా మునుగోడు ప్రజలు కేసీఆర్ వెంటే ఉండి విజయాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ గాండ్ల సుమతి, ఏఎంసి చైర్మన్ శీలం జనాబాయి, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయరామారావు, కొమ్ము బాలయ్య, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా లక్ష దీపారాధన మహోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని మార్కండేయకాలనీలోని మార్కండేయ శివాలయంలో శివాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో లక్ష దీపారాధన మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగుతుంది. కార్తీక మాస లక్ష దీపారాధన కార్యక్రమం సందర్భంగా ఆలయ అర్చకులు రాఘవాచార్యులు భక్తులకు మహాశివునికి రుద్రాబిషేకం, లింగోద్భవము, జ్యోతి ప్రజల్వన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివార్లను పూలచే అలంకరించి 20వేల దీపాలను భక్తులచే వెలిగింపజేసి కార్తీక మాసంలో దీపారాధాన గూర్చి, కార్తీక పౌర్ణమని ప్రాసస్థ్యాన్ని భక్తులకు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బండారి రాజమల్లు, కోశాధికారి గడ్డం రవి గౌడ్, కొండ లక్ష్మిపతి, గడ్డం జానకి రాములు, తోకల మల్లయ్య, కుంట రామన్న, రాపెల్లి సాంబమర్తి, లెంకల రాజిరెడ్డి తదితరులున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...



- సంక్షేమశాఖ మంత్రి కొప్పుల

ధర్మపురి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రైతుబంధు, రైతుభీమాతో పాటు రైతులకు ఉచిత కరెంటు అందించడమే కాకుండా మిషన్ కాకతీయతో ఎన్నో బీడు భూములు సాగులోకి వచ్చాయని పేర్కొన్నారు. రైతులు ఎదిగితేనే సమాజం బాగుంటుందని ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని, రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న పథకాలను ఇతర రాష్ట్రాల్లో సైతం అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 735 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు రూ.2 కోట్ల 45 లక్షల 65 వేల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతోమంది పేదలు వైద్యం కోసం ఇబ్బందులు పడతారని గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారి వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి పేరుతో ఆర్థికసాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, బుగ్గారం జడ్పీటీసీ సభ్యుడు బాదినేని రాజేందర్, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొగిలి శేఖర్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెరాసా శ్రేణుల విజయోత్సవ సంబురాలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మునుగోడులో తెరాసా పార్టీ విజయం సాధించడం పట్ల పెద్దపల్లి పట్టణంలో పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా సంబురాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. గత నెల నుంచి ఉత్కంఠ భరితంగా ఎన్నో విచ్చిన్న శక్తులు కాకుల్లా, గద్దల్లా హైదరాబాద్‌పై వాలి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ప్రయత్నం చేసిన, టిఆర్ఎస్ పార్టీని బదనాం చేయాలని ప్రయత్నం చేసిన, టిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులు చేసిన, టిఆర్ఎస్ పార్టీకి విజయంమందించిన మునుగోడు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ విజిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్, తెరాసా పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, మరుక లక్ష్మణ్, వెన్నం రవీందర్, చొప్పరి అన్వేష్, బొంకూరి సంపత్, బొంకూరి అఖిల్, కుక్క మనోజ్ కుమార్ తదితరులున్నారు.



# గుల్లపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలంలోని గుల్లపేట గ్రామంలోని సెర్ప్ మహిళ సంఘాల వద్ద కొనుగోలు సెంటర్‌ను ఆదివారం గ్రామ సర్పంచ్ జక్కుల తిరుపతి,ఎంపిటిసి దమ్మ సురేంధర్‌రెడ్డి,ఉపసర్పంచ్ గుర్రాల తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎపిఎం వోదెల గంగాధర్,సిసి సంతోష్,విఓఏలు జ్యోతి,నవత,విఓ సభ్యులు యమున, తిరుమల, రైతులు డి.రాజిరెడ్డి, కె.రాజిరెడ్డి, ఆర్.మల్లేషం, జి.గంగాధర్,ఎండి రఫీక్, ఎం.లక్ష్మిరాజం పలువురు రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సాధించిన నిరుపేద బిడ్డ మోతే జయంత్‌కు చేయూత అందించిన రాజేందర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన మోతే అశోక్ రాణి దంపతుల కుమారుడు జయంత్‌కు నీట్‌లో 2700 ర్యాంకు సాధించి నిజామాబాద్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ పొందావలసి ఉండగా ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న మోతే జయంత్ వివిధ పత్రికల ద్వారా సమాచారం తెలుసుకున్న జమ్మికుంటలోని మీసేవ నిర్వాహకులు గూడెపు రాజేందర్ మోతే జయంత్‌కు తన వంతుగా 5వేల రూపాయలను ఆదివారం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ... జయంత్ ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ఈ సమాజంలో ఉన్నటువంటి ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ఈ సమాజంలో ఉన్నటువంటి నిరుపేద ప్రజలకు సేవా దృక్పథంతో ఉచిత వైద్యం చేయాలని అన్నారు. అనంతరం దాత గూడెపు రాజేందర్‌ను టిఆర్ఎస్ నాయకులు, దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ శాలువా కప్పి సత్కరించి అభినందించారు. అదే విధంగా పే బ్యాక్ ద సొసైటిలో భాగంగా చదువుకున్న నిరుపేద బిడ్డలను



ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు. దాతలు మరికొందరు ముందుకు వచ్చి మోతే జయంత్‌ను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్, అంబాల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు

- రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



**మానకొండూర్, ప్రభాతవార్త:** రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని రాష్ట్ర సాంస్కృతిక సారది చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ తెలిపారు. ఆదివారం ఊటూరు, దేవంపల్లి ప్రాథమికి సహకార సంఘం ఆధ్వర్యంలో వెల్ది, రంగపేట, వేగురుపల్లి, దేవంపల్లి, లలితాపూర్, పచ్చునూర్ గ్రామాలలో అలాగే ఐకేపి ఆధ్వర్యంలో జగ్గయ్యపల్లిలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర సాంస్కృతిక సారది చైర్మన్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా పాల్గొని కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు సంక్షేమం కోసం గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. వరిధాన్యం క్వింటాల్ ఏగ్రేట్ రూ.2060, బిగ్రేడ్ రూ.2040రూపాయలను అందజేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు రుద్రవరం లక్ష్మిసాయికుమార్, రోడ్డ పృథ్వీరాజ్, దేవంపల్లి, ఊటూర్ సంఘం అధ్యక్షులు లతాప్రభాకర్‌రెడ్డి, ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, సీఈఓ రవీందర్ రైతులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు

- సిఎం కేసీఆర్ పై ఉన్న విశ్వాసానికి నిదర్శనం మునుగోడు విజయం
- జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మునుగోడు విజయంతో తెలంగాణ ప్రజలు సీఎం కెసిఆర్ వెంటనే ఉన్నట్లు స్పష్టమైందని జగిత్యాల జిల్లా జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.మునుడోగు ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయ దుందుభి మోగింయడంతో,ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల రూరల్,అర్బన్ మండల నాయకులతో సంబరాలు అంబరాన్ని అంటాయి.పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు.జై కెసిఆర్‌జై భారత్ అంటూ నినాదాలు చేశారు.ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుపొందడంపై జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయం ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంపైన ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలించిందని,గత కొంతకాలంగా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు ప్రజలే ఓట్ల రూపంలో సమధానం చెప్పారన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు,కుయుక్తులు పన్నినా,ఎప్పటికీ ధర్మం గెలుస్తుందని మునుగోడు ప్రజలు నిరూపించారని జెడ్పి చైర్‌పర్సన్ తెలిపారు.బీఆర్ఎస్ జాతీయ పార్టీ దేశవ్యాప్త జైత్రయాత్రకు మునుగోడు గెలుపు నాంది కానుందని పేర్కొన్నారు.దేశ రాజకీయాల్లో కూడా సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఖచ్చితంగా ప్రధానపాత్ర పోషించనుందని,ఈ దేశానికి తెలంగాణ ఒక దిక్సూచిగా నిలవనుందని స్పష్టం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్,బిజెపిలకు స్థానం లేదని, తెలంగాణలో ఉన్నది టీఆర్ఎస్ మాత్రమే నని మరోసారి స్పష్టమైందని అన్నారు.టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన టీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ జెడ్పిటిసి మహేష్, పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,మండలరైతు బంధు కన్వీనర్ నక్క రవీంధర్‌రెడ్డి, అర్బన్,రూరల్ మండల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

